# పెంచకోనలో భక్తులకు కనీస వసతులు కల్పించండి



**డక్కిలి, మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని రాపూరు మండలం పెంచలకోనలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తులకు కనీస మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కోరారు. గురువారం ఆయన అ సెంబ్లీలో మాట్లాడుతూ ఈ ఆలయంకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఇక్కడికి వచ్చి నరసింహ స్వామిని దర్శించుకున్నారని గుర్తుచేశారు. అంతటి ప్రాముఖ్యత గల ఈ ఆలయంలో కనీస మౌలిక వసతులు లేక భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. ఈ ఆలయానికి నెల్లూరు, రాయలసీమ నుంచే కాకుండా ప్రకాశం జిల్లా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లోని పలు జిల్లాల నుంచి భక్తులు ఇక్కడకు వచ్చి స్వామి వారిని దర్శించుకొని వెలుతుంటారని చెప్పారు. ఈ ఆలయానికి ప్రతి ఏడాది రూ12 నుంచి 13 కోట్లు వరకు ఆదాయం వస్తుందన్నారు. కానీ ఇక్కడ భక్తుల మనోభావాలకు తగ్గట్టు వసతులు లేవన్నారు. దేవస్థానం వద్ద చాలినన్ని వసతి గృహాలు నిర్మించడం తోపాటు ఆదురుపల్లి- పెంచలకోన రోడ్డును డబుల్ రోడ్డుగా ఆదునీకరించాలని కోరారు. అంతే కాక ఎండా కొండపై నుంచి వచ్చే స్వచ్ఛమైన నీటిని చెక్కుడ్యాం కట్టి భక్తులకు తాగునీటి అవసరాలు తీర్చవచ్చని అభిప్రాయ పడ్డారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దితే ఆలయానిక రాబడి మరింత పెరుగుతుందన్నారు. ఇక వెయ్యి మంది భక్తులు ఒకే సారి కూర్చొని భోజం చేసేలా వంటశాలను నిర్మించాలన్నారు. పోలీసులకు చెక్పోస్టు బిల్డింగ్, విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు వంటి వసతులు కల్పించాలని కోరారు.

18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 22 నవంబర్ 2024 | పేజీలు 12

## వి.కోటలో
# కంకర కష్టాలు

**ఇళ్ల నిర్మాణం... ఇక కష్టం**
**గృహ నిర్మాణం... మరింత ప్రియం**
**చెక్ పోస్ట్ పెట్టారు...**
**సంచి నింపుకుంటున్నారు**
**ఆకాశాన్నంటుతున్న కంకర ధరలు**
**లబోదిబోమంటున్న ప్రజలు**



**వి.కోట, మేజర్‌న్యూస్:**

ప్రభుత్వ తీరుపై ప్రజాగ్రహం. నాడు తొలగిస్తామన్నారు... నేడు మొదలు పెట్టారు.. గత పాలకుల విధానాన్నే అనుసరిస్తున్న ప్రభుత్వం.. కంకరకు కప్పం కట్టల్సిందే.. లబోదిబో మంటున్న గృహనిర్మాణ లబ్ధిదారులు.. మళ్లీ మొదలైన పన్నుల వసూలు.. కంకర, డస్ట్‌కు అదనపు పన్నులు చెల్లించాల్సిందే....ప్రభుత్వం తీరుపై గృహ నిర్మాణం లబ్ధిదారుల ఆగ్రహం.. గృహ నిర్మాణానికి ప్రధానమైన వనరు.. ఒకప్పుడు సరసమైన ధరతో అందరికీ అందుబాటులో ఉండేది.. పేదలు పక్కా ఇల్లు నిర్మాణం చేపట్టేవారు.. ఏమయిందో ప్రభుత్వం కంకరపై కన్నేసింది.. పన్ను పేరుతో రెచ్చిపోయింది.. గుత్తేదారును నియమించింది.. ముక్కు పిండి వసూలు చేస్తోంది.. ధరలు భారీగా పెరిగాయి.. పేదల పక్కాగృహ నిర్మాణం ఆగిపోతోంది.. భారీ ధరతో కంకర కొనలేక.. సరఫరా చేయలేక.. వాహన యజమానులు చేతులెత్తేస్తున్నారు.. ప్రభుత్వ తీరుపై ప్రజాగ్రహం పెళ్ళుబికుతోంది. చిత్తూరు జిల్లా వి.కోట ప్రజలు గృహ నిర్మాణం చేపట్టాలంటే ప్రధాన ముడిసరుకు కంకర. నెల ముందు సరసమైన ధరలకు అందుబాటులోకి ఉండేది. పేదలు అప్పో సొప్పు చేసి గృహ నిర్మాణం చేపట్టి సొంతింటి కల సహకారం చేసుకోవాలని కలగనేవారు. ఆ దిశగా ఇల్ల నిర్మాణం చేపడుతున్నారు. గతంలో ప్రభుత్వం

మిగతా 2లో

## కార్యదీక్షలో ఓ లెజెండ్

**పరిపాలనను పరుగులు పెట్టిస్తున్న మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా**

# షేక్ ఫజులుల్లా

**నిబద్ధతకు నిలువుటద్దం క్రమశిక్షణకు మారుపేరు**

**నాయుడుపేట పట్టణ రూపురేఖలు మారుస్తున్న మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా**

**ప్రజా సమస్యలను పరిష్కార ధ్యేయంగా అవినీతి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతూ ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ**

**సమస్యలను పరిష్కరిస్తూ వార్డులను పర్యవేక్షిస్తూ అభివృద్ధిపై అడుగులు వేస్తూ ప్రజా సమస్యలను తీరుస్తూ అభివృద్ధిపై అడుగులు వేస్తున్న కమిషనర్**

5 లో



**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:**
నీతి, నిజాయితీకి మారుపేరు, నిబద్ధతకు నిలువుటద్దం పనిలో అంకితభావం.. క్రమశిక్షణకు మారుపేరు.. పరిపాలనలో పారదర్శకత, నైతిక విలువలు, జవాబుదారీతనం ప్రజలతో మమేకమవడం, ప్రజా సమస్యలను తీర్చడం, ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తూ సాధించాలన్న సంకల్పం ఇవన్నీ ఈ అధికారికి తెచ్చిపెట్టుకున్న ఆభరణలే... చేపట్టిన బాధ్యతలను నిస్పక్షపాతంగా నిర్వర్తిస్తూ కొందరు నొచ్చుకున్న, మరికొందరు మెచ్చుకున్న అనుకున్న పనిని సాధించేందుకు కార్యసాధన దిశగా నడిపించడమే ఆయన నైజం.. సాధారణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పట్టుదలతో ఉన్నత చదువులు అభ్యసించి ప్రస్తుతం నాయుడుపేట పట్టణంలో మున్సిపల్ కమిషనర్‌గా విధినిర్వహణలో ఓ లెజెండ్ అధికారిగా నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా అని చెప్పవచ్చు.

# మత్స్యకారుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లాలో ఆక్వారంగాన్ని అభివృద్ధి చేస్తాం
- ఫ్లెమింగో ఫెస్టివల్ ఘనంగా నిర్వహిస్తాం
- జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, జిల్లాలో ఆక్వారంగాన్ని ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి చేస్తామని, ఫ్లెమింగోఫెస్టివల్ ఘనంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లా మత్స్యశాఖ వారు నిర్వహించిన ప్రపంచ మత్స్యకార దినోత్సవం కార్యక్రమంలో పలు మత్స్యకార సంఘాల నాయకులు, ఆక్వాసాగు రైతులు, హ్యాఛరీ ప్రతినిధులు హాజరవగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. పలువురు ప్రతినిధులు ఆక్వా, మత్స్య పలు అంశాలపై సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆక్వా రైతులను దృష్టిలో పెట్టుకొని దేశవ్యాప్తంగా మన రాష్ట్రంలో ఎక్కువ ఉత్పత్తులు ఉంటూ ఎగుమతిలో ముందుందని తెలిపారు. తిరుపతి జిల్లా మత్స్యకారులకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మత్స్యకార భరోసా పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంతొందని, ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ కమిషనర్ విజయవాడ వారి సూచనల మేరకు 03.05.2024న బోట్ల గణన నిర్వహించబడిందని తెలిపారు. జిల్లాలో 880 బోట్లు, 4203 మంది సిబ్బంది ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వ మ్యానిఫెస్టో ప్రకారం, చేపల వేట నిషేధ కాలంలో సముద్ర మత్స్యకారుల కుటుంబాలకు రూ.10వేలను పెంచి రూ.20 వేలు చేయడానికి కట్టుబడి ఉందని, తద్వారా జిల్లాలో మత్స్యకార భరోసా పథకం కింద 3786 మంది లబ్ధిదారులకు రూ.7.57కోట్లు మత్స్యకార కుటుంబాలకు ఆర్థికంగా సహాయమందించడం మరియు జీవనోపాధి మెరుగుపరచడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. జిల్లాలో ఈ ఏడాది ఫ్లెమింగో ఫెస్టివల్ రాష్ట్ర పండుగగా అటవీ, పర్యాటక, మత్స్య శాఖల సమన్వయంతో ఘనంగా సంబరాలు నిర్వహిస్తామన్నారు. ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాల మధ్యన పులికాట్ సరస్సులో చేపల వేటపై మత్స్యకారుల మధ్యతలెత్తిన వివాదంపై జిల్లా కలెక్టర్‌గా పక్కన రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్ ఎస్పీతో మాట్లాడడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా ప్రభుత్వం దీనిపై దృష్టి సారించిందని సదరు వివాద శాశ్వత పరిష్కారానికి త్వరలో చర్యలు చేపట్టబోతున్నామని తెలిపారు. ఆక్వా రైతులకు పవర్ సబ్సిడీపై




మిగతా 2లో

# సైబర్ నేరగాళ్ల నుంచి జాగ్రత్తలు పాటించండి

**జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**
డిజిటల్ అరెస్ట్ అనేది బాధితులు కష్టపడి సంపాదించిన డబ్బును మోసం చేసే ఆన్‌లైన్ స్కామ్ స్కామర్లు బాధితులను బెదిరించి, అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. వారు తరువాత డబ్బును డిమాండ్ చేస్తారు. చెల్లింపు చేయడానికి వారిపై ఒత్తిడి తెస్తారు, భాధితుడిని ఫోన్ ముందు నుండి కదలకుండా టెన్షన్ పెట్టి తమ పని కానిచ్చుకుంటారు. ఢిల్లీ, ముంబై లాంటి సిటీస్ నుంచి పోలీసులమంటూ ఓ ఫోన్ చేస్తారు మీకు పార్సిల్ వచ్చింది ఈ పార్సిల్‌లో డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాలు ఉన్నాయని మిమ్మల్ని అరెస్టు చేయాలంటారు. పార్సిల్ ఎవరిచ్చారు ఎక్కడి నుంచి వచ్చింది అన్ని వివరాలు చెప్పకనే చెప్తారు. దాన్ని నమ్మిన ప్రజలు వెంటనే భయాందోళనకు గురవుతారు. ఎవరు ఏం చేయలేరంటూ ఇంకా భయపడతారు. ఇది ఆలోచించుకునే గ్యాప్‌లోనే మరోకాల్ చేస్తారు. మరో డిపార్ట్మెంట్ నుంచి అంటూ ఇంకా భయపెడతారు. ఆ భయాన్ని ఆసరాగా చేసుకుని ఇంకో కాల్ చేసి వారే అరెస్టు నుంచి తప్పించుకోవాలంటే



కొంత డబ్బు కట్టాలంటూ అవకాశం కల్పించినట్టు మాట్లాడతారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులు రీత్యా అప్పటికే భయానికి గురైన ప్రజలు ఆ మాటను నమ్మి ఎందుకు వచ్చిందిలే తలనొప్పి అనుకుని ఎంతోకొంత అమౌంట్ వేయడం మొదలు పెడతారు. చాలా మంది అనుమానంతో మధ్యలోనే స్టేషన్‌కి వస్తే, మరికొంతమంది డబ్బులు మొత్తం పోగొట్టుకున్నాక స్టేషన్‌కి వస్తున్నారు. ఇలాంటి కేసులు పెరుగుతూ ఉండడంతో పోలీసులు అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. సైబర్ మోసాల్లో డబ్బులు

మిగతా 2లో

## సైబర్ నేరగాళ్లు నుంచి జాగ్రత్తలు పాటించండి

(మొదటిపేజీ తరువాయి)

పోయిన తర్వాత తిరిగి మొత్తం తీసుకురావడం కష్టతరం అవుతుంది మోసం జరిగిన వేంటనే పిర్యాదు చేస్తే రికవరి శాతం ఉంటుంది. కాబట్టి పోవడానికి ముందే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి మోసాలకు గురికాకుండా ఉండాలంటూ సూచనలు జారీ చేస్తున్నారు. ఏమాత్రం అనుమానం వచ్చినా స్థానిక పోలీసుల్ని సంప్రదించాలి. వీటికి అడ్డుకట్ట పడాలంటే బ్యాంక్‌లతో పాటు పబ్లిక్ కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

**ముఖ్యంగా ప్రజలు తెలుసుకోవల్సిన విషయాలు...** ప్రభుత్వ సంస్థలు వీడియో కాల్స్ లేదా మెసేజ్‌లు ద్వారా అరెస్టులు చేయవు లేదా బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దు. తెలియని లావాదేవీలు చేయకుండా జాగ్రత్తగా ఉండాలి. బ్యాంకులు, ప్రజల సహకారం ద్వారా డిజిటల్ అరెస్ట్ మోసాలను నిరోధించడానికి చర్యలు తీసుకోవాలి. మీ బ్యాంకు వ్యక్తిగత వివరాలను తెలియని వారు ఎవరితోనూ పంచుకోకూడదు. ఇలా తగిన జాగ్రతలు పాటిస్తే కొంతమేర నష్టాన్ని తగ్గించ వచ్చునని, అంతే కాకుండా మనకు తెలియని నెంబర్ నుండి వాట్సప్ వీడియోకాల్ వస్తే ఎట్టిపరిస్థితుల్లో కూడా స్పందించకూడదని అవసరమైన సమయంలో సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాకుండా డైల్ 112 లేదా పోలీస్ వాట్స్ అప్ నెంబర్ 80999 99977లకు కూడా ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు కోరారు.

## విద్యతో పాటు విలువలు ముఖ్యం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** విలువలు లేని విద్య నిరుపయోగమని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసి నాథం అన్నారు. గురువారం చిత్తూరు నగరంలోని స్థానిక జైహింద్ నగర పాలక పాఠశాలలో పి.తులసినాథం విద్యార్థులకు ఉచిత నీతికథల పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా



జైహింద్ పాఠశాల, మార్కెట్ ఉర్దూపాఠశాల, ఖాజీ పాఠశాలలకు చెందిన 300మంది విద్యార్థులకు నీతిపద్యాలకు పుస్తకాలను ఉచితంగా అందించారు. ఆయన మాట్లాడుతూ నీతికథలు, నీతిపద్యాలు బాల్యాన్ని తీర్చిదిద్దుతాయన్నారు. అంతర్జాతయ మాతృభాష దినోత్సవం లోపుగా వందకు పైగా పద్యాలు నేర్చుకున్న పిల్లలందరికీ బహుమతులు అందిస్తామన్నారు. ఈ కార్యకమంలో ప్రధానోపాధ్యాయిలు కల్పన, ముక్యార్ అహ్మద్, చంద్రశేఖర్, మహబూబ్ బాషా, తనూజ, సరిత, చాణిక్య నాయుడు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు



గురువారం సాయంత్రం నుండి జిల్లా వ్యాప్తంగా పోలీసులు చట్టవిరుద్ధ కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపారు. ఆకస్మిక తనిఖీలు చేపట్టి మత్తు పదార్థాల నిర్మూలనే ధ్యేయంగా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం రైల్వే స్టేషన్ బస్టాండ్‌ల వద్ద ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అసాంఘిక కార్యకలాపాలకు తావులేదని ఎట్టి పరిస్థితిలో కూడా ఉపేక్షించేది లేదని ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి చట్ట విరుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని చూస్తే కఠినచర్యలు తీసుకుంటామని అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లాపోలీసులు హెచ్చరించారు. ఏదైనా సమాచారం ఉంటే దగ్గర ఉన్న పోలీస్ వారికి లేదా డైల్ 112 లేదా వాట్సప్ నెంబర్ 8099999977కి సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## సంస్కృతి వర్సిటీలో రాష్ట్ర స్థాయి సదస్సు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో గురువారం నెహ్రూ యువ కేంద్రసంఘటన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి హిందీ సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య జిఎస్ కృష్ణమూర్తి విచ్చేసి హిందీ భాష రాజ్య భాష అని, దేశాన్ని కలిపే భాష అని పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ రాష్ట్ర సంచాలకులు



అంశుమాన్ ప్రసాద్‌దాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హిందీ నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తించాలన్నారు. హిందీ పండితులు వేద్ ప్రకాష్ బోర్కర్, లతా మంగేష్‌ల చేత హిందీ నుండి ఆంగ్లంలోకి అనువాదానికి ఉపయోగపడే ఈ టూల్స్‌ను హాజరైన సభ్యులందరికీ వివరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా యువజన అధికారులు, గణాంక అధికారులు, యువ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాంపస్ ఇంటర్వ్యూలో 117 మంది విద్యార్థులు ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు 117 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణమ్మ తెలిపారు. కళాశాలలోని తృతీయ సంవత్సరం విద్యార్థినులకు గురువారం సత్వా ఇన్ఫోటెక్ అసోసియేట్ ఎగ్జిక్యూటివ్ అండ్ టెక్నికల్ సపోర్ట్ స్పెషలిస్ట్ ఉద్యోగాలకు క్యాంపస్ డ్రైవ్ ను నిర్వహించి నియామక ప్రక్రియ చేపట్టారు. ఈ క్యాంపస్ డ్రైవ్‌లో 190మంది విద్యార్థినిలు పాల్గొనగా 117 మంది విద్యార్థినిలు ఎంపికయ్యారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ అభివృద్ధిస్తూ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులను ఆకాంక్షించారు. కళాశాల ప్లేస్మెంట్ సెల్ ఆఫీసర్ డాక్టర్ కె.పి పద్మజ, సదర్లాండ్ సంస్థ, సత్వా ఇన్ఫోటెక్ సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ సెల్ సభ్యులు డాక్టర్ జె రాధాకృష్ణ, డాక్టర్ కె శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## వి.కోటలో కంకర కష్టాలు

(మొదటిపేజీ తరువాయి)

జగనన్న గృహ నిర్మాణం పేరుతో వేల ఇల్లు మంజూరు చేసింది.నిర్మాణ పనులు శరవేగంగా సాగాయి.పట్టణ కేంద్రాలలో సైతం భవన నిర్మాణ పనులు ఊపందుకున్నాయి.అయితే ప్రధాన ముడిసరుకైన కంకర ధర ట్రాక్టర్ లోడు రూ.2800, టిప్పర్ లోడ్ 10,300 రూపాయలకు సరఫరా చేసేవారు. అయితే ప్రభుత్వం పన్ను వసూలు చేయాలని తీసుకున్న నిర్ణయం గృహ నిర్మాణాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది.కంకర విక్రయంపై భారీగా పన్ను విధించింది. ప్రైవేటు గుత్తేదారుని నియమించి కంకర క్వారీ వద్ద ప్రత్యేక తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసింది.దీంతో తక్కువ ధరలకే దొరుకుతున్న కంకర ధరలు ఆకాశాన్ని అంటాయి.ట్రాక్టరు కంకర కు క్వారీ వద్దే 3200 రూపాయలు, టిప్పరుకు15000 చెల్లించాలి. వాహనాల ద్వారా ఇళ్లవద్దకు చేర్చడానికి రవాణా చార్జీలు కలిపితే 3800 నుండి 4500దాకా, టిప్పర్ ధర 15000 నుండి 18000 వేల రూపాయలు చెల్లించాల్సన దుస్థితి నెలకొందని వాహన యజమానులు,ప్రజలు వాపోతున్నారు. కంకర సరఫరాతో బతుకుతున్న ట్రాక్టర్ యజమానులు ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు.వాహన యజమానులు కంకర సరఫరాతో జీవనం గడిపేవారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నును ఎత్తివేస్తామని హామీ అధికారంలోకి వచ్చారు వందరోజులు గడుస్తోంది గత సర్కార్ నిర్ణయానికి వంత పాడుతూ పన్ను వసూళ్లకు తెరలేపారు. ప్రస్తుత నిర్ణయంతో సరఫరా నిలిపివేయాల్సిన దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్ లోడ్డు కంకరకు గుత్తేదారు 750 రూపాయలతో రసీదు ఇస్తున్నారు. అయితే 2200 వసూలు చేస్తున్నారు. ఇన్ని ఏళ్లుగా లేని విధానాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టి పన్నులు వసూలు చేస్తూ ప్రజలను నిలువు దోపిడీ చేయడం తగదని వారు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. దీంతో ప్రభుత్వ పక్క భవనాల నిర్మాణం మరింత పెరుగుతోంది. పనులు ఆగిపోయే పరిస్థితులు దాపురిస్తాయి. పేదల సొంతింటి కలను దూరం చేయాలనే ప్రభుత్వం ఇలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకొంటోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పన్నులు పేరుతో కంకర ధరను భారీగా పెంచే నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని, తనిఖీ కేంద్రాలను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అట్లుకానియడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని, రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని వారు హెచ్చరిస్తున్నారు.

## మత్స్యకారుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

త్వరలో ప్రభుత్వం నుండి అందే మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. లో ఓల్టేజి కరెంటు సమస్యపై ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులతో సమావేశం నిర్వహించి తగిన సామర్థ్యంతో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు, కోట మండలం రాచ గన్నేరు వద్ద అవసరం మేరకు సబ్ స్టేషన్ ప్రపోజల్ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని, పరిశ్రమలకు కరెంటు సమస్య పరిష్కారానికి ఏపీ ట్రాన్స్ కో ద్వారా జిల్లాలో రెండు సబ్ స్టేషన్ లకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఆక్వా ఫీడ్ అంశం, అప్సర యాక్ట్ అంశం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అలాగే చుక్కల భూములకు సంబంధించిన అంశాలు ఆక్వా, మత్స్య కారుల రైతులకు సంబంధించినవి త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పులికాట్ సరస్సుకు సంబంధించి పూడిరాయి దరువు పులికాట్ ముఖద్వారం వద్ద పూడికతీత పనులకు పరిపాలన అనుమతులు వచ్చాయని తొందరలోనే నిధులు విడుదల అవుతాయని అనంతరం పూడికతీత పనులు చేపడతామన్నారు. తడ సూళ్లూరుపేట ప్రాంతాలలో ఆక్వా, మత్స్య ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని, అలాగే అన్ని రేవులలో సోలార్ లైటింగ్ ఏర్పాటుకు కోరిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ పథకం అనుసంధానంతో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మత్స్యకార కుటుంబాలకు హౌసింగ్ కొరకు కోరిన నేపథ్యంలో తప్పకుండా అర్హత మేరకు మంజూరు చేస్తామని, తుఫాను పునరావస కేంద్రాలు శిథిలా వస్థలో ఉన్నాయని పలువురు తెలపగా ప్రతిపాదనలు పంపుతామని, ఎస్‌హెచ్‌జి రివాల్వింగ్ ఫండ్ సమస్యపై స్పందిస్తూ పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా మత్స్యకార రంగానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి ఆదిశలో చర్యలు చేపడుతున్నారన్నారు. అనంతరం పలువురు ఆక్వా, మత్స్యకార సాగు రైతులకు నేతలకు సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి నాగరాజు, ఫిషరీస్ డెవలప్మెంట్ అధికారులు, జిల్లా అధ్యక్షులు మత్స్యకార సహకార సంఘం జివిరత్నం, పులికాట్ సరస్సు మత్స్యకారుల సంఘం బొమ్మన శ్రీధర్, హేచరీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాగర్ రెడ్డి, మత్స్య, ఆక్వా సాగు రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సినీ నటుడుని కలిసిన అట్ల కృష్ణయ్య

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పునభాక గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, పెళ్లకూరు మండల గౌడ్ సంఘం అధ్యక్షులు అట్ల కృష్ణయ్య నెల్లూరులోని గంధ మహోత్సవంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న సినీ నటులు సుమన్ గౌడ్‌ను శ్రీ కాళహస్తి గౌడ్ సంఘము ఆధ్వర్యంలో మర్యాదపూర్యాకంగా కలిశారు. వారిని సాలువాతో సత్కరించారు.



## డ్రోన్ శిక్షణ, తయారీపై ఎస్వీయు ఒప్పందం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో రూమ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చాలని ఉద్దేశాన్ని ఎస్వియూ ప్రవేశపెట్టింది. డ్రోన్ శిక్షణ తయారీ అంతరిక్ష సాంకేతికలలో అగ్రగామిగా ఉండాలని ఉద్దేశంతో గురువారం ఎస్వియు ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు, రిజిస్టర్ ఆచార్య మాదాలభూపతి నాయుడు రూసా ప్రతినిధులు వివిధ సంస్థల "డ్రోన్స్, స్పేస్ టెక్నాలజీస్ కన్సార్టియం" ప్రతినిధులు అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఈ భాగస్వామ్యంలో శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం, ఆర్‌ఎఫ్‌ఎల్‌వై ఇన్నోవేషన్స్ ప్రవేట్ సంస్థ, ఎర్త్‌నౌ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ మిస్టర్ రితేష్ కుమార్ సింగ్, ఏరో హబ్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, సి ఇఓ బరహలికర్ నర్సింగ్ రావు, ఔరంటియస్ డైరెక్టర్ ప్రణవ్‌కుమార్ చిట్టే, టెక్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీనివాస్ ప్రసాద్ కుందూరు ఆయా సంస్థలు సంస్థ ప్రతినిధులు సంతకాలు చేశారు. ఆచార్య అప్పారావు మాట్లాడుతూ పరిశ్రమ-విద్యాపరమైన పరిశోధన, ఆవిష్కరణలు, శిక్షణ నైపుణ్యాభివృద్ధి కోసం ఒక బలమైన పరివర్తనాత్మక సహకారాన్ని పెంపొందించడంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా ఈ అవగాహనా ఒప్పందము నిలుస్తుందన్నారు. దీనిని విద్యార్థులు, పరిశోధకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆచార్య భూపతినాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతిశీల డ్రోన్ విధానాన్ని అద్దంలాంటి ఈ ఒప్పందం డ్రోన్ తయారీ, పరిశోధన, శిక్షణ అభివృద్ధికి రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా మార్చడానికి ఇదీ పునాది వంటిది అన్నారు. ఇది ఎస్వియు పరిశోధన ప్రయాణానికి దోహదపడుతుందన్నారు. ఇది ఎస్వియూ పరిశోధన ప్రయాణానికి దోహదపడుతుందన్నారు. ఈ ఒప్పందం నందు ప్రధాన లక్ష్యాలు పరిశోధన, ఆవిష్కరణలు, డిజిసిఏ - ఆమోదిత ఆర్పిటిఓ ధృవపత్రాలచే గుర్తింపు పొందిన నైపుణ్యం-నిర్మాణం, ఇంక్యుబేషన్ విద్యా కార్యక్రమాలను మెరుగుపరచడం, ఆంధ్రప్రదేశ్‌లో స్థిరమైన ఆర్థికవృద్ధిని నడిపించే ప్రాజెక్టులను సులభతరం చేయడం, విస్తృత అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో భాగస్వామిగా మారడం, కేంద్ర మహిళలకు ఉద్దేశించిన పథకం "డ్రోన్ దీదీ" ద్వారా మహిళలకు సాధికారత కల్పిస్తూ సిఎస్ఆర్ కార్యక్రమాల కింద అత్యాధునిక డ్రోన్ పరిశోధన సౌకర్యాన్ని ఏర్పాటు చేయడము, పర్యావరణ సమతుల్యతను సాధించడం అన్నారు. ఈ కార్యక్రమంలో రూసా కోఆర్డినేటర్లు ఆచార్య టి.రమశ్రీ, డాక్టర్ వి.ఉషారెడ్డి, రూసా సిఇఒ వంశీకృష్ణ రాయలు, ఎస్వియు ఇంజనీర్ తాండవ కృష్ణ పాల్గొన్నారు.



## తిరుచానూరులో శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుచానూరు గ్రామపంచాయతీలో కార్తీక బ్రహ్మోత్సవాలు సందర్భంగా గురువారం పంచాయతీలోని వివిధ ప్రాంతాలలో శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. రోడ్డు పైన చెత్త లేకుండా శుభ్రం చేసి, పంచాయతీ పరిధిలో ఉన్న చిన్న చిన్న కాలువలలో పేరుకుపోయిన మురికి తీసి అక్కడ బ్లీచింగ్ చెల్లించి, అలాగే దోమల నివారణ కొరకు పాగింగ్ చేయడం జరిగింది. ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో రూరల్ ఎంపీడీవో రామచంద్ర, పిఓపిఆర్డి మాధురి, పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ సిబ్బంది సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.




## సిమెంట్ రోడ్డు పనులను పరిశీలించిన ఎంపీడీఓ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలంలో ఉపాధి హామీ నిధులతో రూ.5.33 కోట్లతో జరుగుతున్న 149 సిమెంట్ రోడ్డు పనులను రూ.40 లక్షలతో జరుగుతున్న బిటి రోడ్డు పనులను మొరసనపల్లి రాళ్లబూదుగూరు, కర్లగట్ట గ్రామ పంచాయతీలలో గురువారం ఎంపీడీఓ కుమార్ పరిశీలించారు. పనుల నాణ్యతను 100% ప్రభుత్వ నిబంధనల ప్రకారంచేయాలని, సకాలంలో పనులు పూర్తి చేసి వాటిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. కర్లగట్ట గ్రామ పంచాయతీ నందు తమ్మిగానిపల్లి నుండి కృషి విజ్ఞాన కేంద్రంనకు వేస్తున్న తారు రోడ్డు పనిని పరిశీలించిన ఎంపీడీఓ సంతృప్తి వ్యక్తం చేసినారు.మిగిలిన పనులను సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీఓ ఇంజినీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో హరినాథ్ టెక్నికల్ అసిస్టెంట్ ధర్మలింగం ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ పాల్గొన్నారు.



## సామాజిక సమస్యలపై విద్యార్థులు సర్వే చేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వివిధ గ్రామాలలో ప్రజలకు వస్తున్న వివిధ రకాల ఆదాయ వనరులు, ఖర్చువివరాలపై సమగ్ర సర్వే ద్వారా పూర్తి వివరాలను తెలుసుకోవడంతో సమాజం పట్ల పూర్తి అవగాహన కలుగుతుందని సోషియాలజీ విభాగం ఆచార్యులు కుసుమ అన్నారు. శ్రీవేంకటేశ్వర విద్యాలయం సామాజిక శాస్త్ర విభాగం విద్యార్థులకు క్షేత్ర పర్యటన రెండవ రోజు భాగంగా ఆమె దిశ, నిర్దేశం చేశారు. శేషాపురం, కందులవారిపల్లి గ్రామాలలో విద్యార్థుల చేత ఇంటింటా సర్వే చేయించి ఆరోగ్యం, ఆదాయం, పరిశుభ్రత వంటి అంశాలు గురించిన వివరాలు సేకరించారు. గ్రామాలలోని ప్రజలకు పచ్చదనం, పరిశుభ్రత, ఆరోగ్యంపై శ్రద్ధ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పైగ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు లభించే పౌష్టిక ఆహారంపై కూడా విద్యార్థులకు, టీచర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కన్సల్టెంట్లు డాక్టర్ రమణయ్య, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ బాబు ప్రవీణ్ కుమార్, డాక్టర్ ముకుంద నాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పండుగ వాతవరణంలో అంతర్జాతీయ పురుషుల దినోత్సవం

**యాదమరి, మేజర్‌న్యూస్:** కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్‌లో ప్రధానోపాధ్యరాలు ఎ.పి. లలిత, మహిళ ఉపాధ్యాయునుల అధ్వర్యం పాఠశాల పనిచేసే 16మంది పురుష టీచర్స్‌ను అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భం ఘనంగా సత్కారించి గిఫ్ట్ అదించారు. స్త్రీలు,పురుషులు ఒకరిపై ఒకరి గౌరవ, మర్యాదలు చూపించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేస్తుంటే చిన్న తనం నుంచే బాల బాలికలకు స్త్రీలపై సంఘంలో సత్ప్రవర్తన కలిగి ఉంటారని ప్రిన్సిపాల్ ఎ.పి.లలిత అన్నారు. సీనియర్ గణితోపాధ్యయులు కనకాచారి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తనతో పనిచేసే సోదర మహిళలతో గౌరవ ప్రధానంగా చూడవలసిన అవశ్యకత ఎంతైన ఉన్నదన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్డులు పాల్గోన్నారు.




## 26న ధర్నా జయప్రదం చేయండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుకు సిద్ధం కావాలని వామ పక్ష నాయకులు పిలుపునిచ్చారు. గురువారం గూడూరు టవర్ క్లాత్ వద్ద ఈనెల 26న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై యావత్తు ప్రజానీకం పోరాటాలకు సన్నదం కావాలని, కూటమి ప్రభుత్వం శరవేగంగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అందులో భాగంగానే విద్యుత్ చార్జీల పెంపుదల, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఏఒక్కటి కూడా అమలుపరిచేందుకు చంద్రబాబు ప్రభుత్వం సిద్ధం కావడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మికరైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ధర్నాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ 26వ తేదీన జరిగే తిరుపతి కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మహా ధర్నాలో పెద్ద ఎత్తున జిల్లా ప్రజానీకం పాల్గొని సమర శంఖం పూరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ , బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, సీపీఎం పట్టణ కార్యదర్శి కాలేశా, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు చంద్రయ్య, రైతు సంఘం రమేష్ రైతు పార్దయ్య మునిరత్నం నాయుడు, సీపీఎం ముత్యాలయ్య పాల్గొన్నారు.



## ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి : ఎంపీడీఓ

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజ లకు చేరువ చేసేందుకు ప్రజలకు సచివాలయం అధికారులు, సిబ్బంది, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఓజిలి ఎంపీడీవో విజయలక్ష్మి సచివాలయ సిబ్బందికి తెలియజేశారు. ఓజిలి మండల పరిధిలోని ఓజిలి, మాచవరం, ఆరిమేనుపాడు, చిలామను చేను, సచివాలయాలను గురువారం ఓజిలి ఎంపీడీవో విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా ఓజిలి సచివాలయంలోని ఆధార్ క్యాంప్ నుపరిశీలించి అనంతరం అటెండ్ రిజిస్టర్ పరిశీలించారు. సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ స్పందనలో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సచివాలయం సిబ్బందికి సూచించారు. డ్రాప్‌అవుట్ పిల్లలను గుర్తించి వారిని స్కూల్లోకి చేర్పించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని సచివాలయ సిబ్బందికి సూచించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని అదేవిధంగా సిబ్బంది సచివాలయానికి వచ్చినప్పుడు, వెళ్ళినప్పుడు రిజిస్టర్లో సమయం రాయాలని, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేటట్లు చూడాలని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి వారికి అవగాహన కల్పించాలని సిబ్బందికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆంబూరులో 35 జీపీఆర్ఎస్ ఒకే సమస్య అర్జీలపై సర్వే

**మొదటి రోజు సర్వేలో 17 ఎకరాలు గుర్తింపు**
**రెండో రోజు సాగని సర్వేపై అర్జీ దారుల ఆవేదన**
**మేత బీడు లేకపోతే పశువుల మేత ఎలా? అంటున్న పాడి రైతులు**
**85 ఎకరాలు ప్రభుత్వ భూమి, చెరువు సర్వేకు సన్నాహాలు**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సర్వే నెంబర్ 272 స్మశానం, 274-4, 275, 276-2లోని మేత బీడు ఆక్రమణలపై, రెండు నెలలు క్రితం నుండి వరదయ్యపాలెం తహసీల్దార్‌కు తెలియజేసిన, రెండు వారాల క్రితం సూళ్లూరుపేట ఆర్‌డిఓకు తెలియజేసినప్పటికి ఇంతవరకు ప్రభుత్వ మేత బీడు భూమికి ఏర్పాటు చేసిన కంచె తొలగించక పోవడంతో ఆంబూరు గ్రామస్థులు ఆగ్రహించి ఇదే సమస్య పై సుమారు 38 వినతిపత్రాలను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రభుత్వం ద్రుష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన రెవిన్యూ అధికార యంత్రాంగం, బుధవారం ఐదుగురు సర్వేయర్‌లు, నలుగురు విఆర్‌ఏలు, ఒక విఆర్‌ఓ స్వయంగా సర్వే చేపట్టారు. ఉదయం 11గంటల నుండి సాయంత్రం 4గంటలకు సర్వే చేపట్టి సుమారుగా 17ఎకరాలు గుర్తించినట్టు గ్రామస్తులు తెలిపారు. 1-11-2024న కొంత ప్రభుత్వ భూమిలో నాట్లు వేయడానికి భూమిని సిద్ధం చేసినపుడు స్థానిక తహసీల్దార్ రాజశేఖర్ అడ్డుకుని నాట్లు ఆపాల్సిందింగా ఆక్రమణ దారులకు తెలియజేశారు. సర్వే జరిగే సమయంలో చూడగా, మేత బీడులో వరి మొలకలను చూసి, ఇటు రెవిన్యూ సిబ్బంది, అటు గ్రామస్తులు ఆశ్చర్యానికి లోనయ్యారు. తహసీల్దార్ మాటకు విలువ ఇవ్వని ఆక్రమణ దారునిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పలువురు అభిప్రాయపడ్డారు. మరికొందరు ఇలా చేస్తున్నాప్పటికి ఎందుకు చర్యలు తీసుకోలేక పోతున్నారో తమకు అర్థం కావడం లేదని, అధికార పార్టీ నాయకుడు కావడమే ఇందుకు కారణమా అని, అధికార పార్టీలో ఉంటే ఏమి చేసిన అడిగేవారు లేరని రెచ్చి పోతున్నారని కొందరు అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వంలో పెద్దదిక్కు లేకపోవడం వల్లే ఇలా జరుగుతుందని చర్చించుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మికంగా చేపడుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్‌ఎస్) ఒకే సమస్య పై ఇన్ని అర్జీలు రావడం అంటే గ్రామంలో పరిస్థితిని జిల్లా ఉన్నత అధికారులు, రాష్ట్ర ఉన్నత అధికారులు ద్రుష్టి సారించి, సమస్య ఏమేరకు పరిష్కారం చేస్తారో వేచి చూడాలి. బుధవారం తొలిరోజు హడావుడిగా సాగిన సర్వేలు, రెండో రోజు ఇంటింటి సర్వే పేరుతో వాయిదా వేయడంపై గ్రామస్థుల్లో పలు అనుమానాలకు దారితీస్తుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. రెండో రోజు సర్వే ఆగడంపై కొన్ని శక్తులు ఉన్నాయా అన్న అనుమానం గ్రామస్థుల్లో బలంగా నాటు కుంది. ఇప్పటికైనా మీనమెషాలు లెక్కపెట్టకుండా 35అర్జీలకు సరైన పరిష్కారం చూపడం కూటమి ప్రభుత్వంకు పెనుసవాలుగా మారింది. తమ వినతిపత్రాలకు సరైన పరిష్కారం దొరికే వరకు పోరాటం తప్పదని పలువురు గ్రామస్థులు తేల్చి చెపుతున్నారు. అవసరమైతే జిల్లా కలెక్టర్, జిల్లా ఇంచార్జి మంత్రి, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి, మంగళగిరి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం పిజిఆర్‌ఎస్, ముఖ్యమంత్రి దృష్టికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో కలిసేందుకు, సమస్య పరిష్కారం కొఱకు ఎంత దూరమైన వెళ్లేందుకు తాము సంసిద్ధంగా ఉన్నామని అర్జీదారులు అంటున్నారు. ఇలాంటి ఆక్రమణ దారులు టీడీపీలో ఉంటే పార్టీ అప్రతిష్ట పాలవుతుందని, అక్రమణలకు పాల్పడే వారిని అధికార కూటమిలో భాగస్వామ్యం ఐన టీడీపీ నుండి సస్పెండ్ చేసి,బహిష్కరించాలని టీడీపీ అభిమానులైన అర్జీ దారులు కోరుకుంటున్నారు.

## మాజీ సర్పంచ్, తెదేపా సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యంకు సతీ వియోగం

### పలువురు పరామర్శ



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలం బిజికేపాలెం మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబోతు సుబ్రహ్మణ్యంకు సతీ వియోగం కలిగింది. సుబ్రహ్మణ్యం సతీమణి ఎర్రబోతు చెంగమ్మ(68)మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె బుధవారం మధ్యాహ్నం కన్ను మూశారు. విపరీతమైన ఊపిరి తిత్తుల వ్యాధితో బాధపడుతున్న ఆమె గత కొంతకాలంగా మంచంపై ఉంటోంది. బుధవారం ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లగా వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తీర ప్రాంత అణగారిన సామాజిక వర్గాలకు అండ, రాజకీయ నేపథ్యం కలిగిన సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం సతీమణి చెంగమ్మ బస్సు సౌకర్యం కూడా సక్రమంగా లేని ఈ ప్రాంతానికి విచ్చేసే అధికారులు, ప్రజాప్రతినిధులు, పత్రికా విలేకరులను సైతం ఆప్యాయంగా పలకరించి, అన్నం పెట్టే అన్నపూర్ణగా పేరు సంపాదించుకుంది. దీంతో పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సుబ్రహ్మణ్యం మిత్రులు, బంధువులు తరలివచ్చి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురువారం అశ్రునయనాల నడుమ అంత్యక్రియలు నిర్వహించారు. స్థానిక సీనియర్ నాయకులు సోమరాజుపల్లి రాఘవేంద్రరావు, పలువురు ఆమె మృతికి సంతాపం, కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ఎర్రబోతు సుబ్రహ్మణ్యం ఆయన కుమారుడు ఉదయ్ కుమార్‌లను పలువురు పరామర్శించారు.



## జిల్లాలోని రిజర్వాయర్ పనులు వేగవంతం చేయండి: కలెక్టర్

**తిరుపతి బ్యూరో మేజర్‌న్యూస్ :** జిల్లాలోని దీర్ఘకాలంగా పూర్తికాని రిజర్వాయర్ పనులను వేగవంతం చేసేలా ప్రత్యేక దృష్టి చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు బాలాజీ రిజర్వాయర్, మల్లెమడుగు రిజర్వాయర్ పెండింగ్ పనుల పురోగతిపై నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, ఆదిశగా అధికారులు ప్రాజెక్టు పనుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి తిరుపతి, తిరుమల ప్రజలకు త్రాగునీరు, సాగునీరు సమస్య లేకుండా పనులు పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలోని దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి నీటి నిల్వలను సంవృద్ధిగా ఉండేలా చూసి ఆయకట్టు ద్వారా సాగు, త్రాగు నీరు అందేలా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు గంగా ప్రాజెక్టు, జి.ఎన్.ఎస్.ఎస్ ఎస్.ఈ మదన గోపాల్, తెలుగు గంగ ప్రాజెక్టు ఈ.ఈ (వెంకటగిరి) రాదా కృష్ణ మూర్తి , తిరుపతి మైనర్ ఇరిగేషన్ ఈ ఈ వెంకటేశ్వర్ ప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## చిత్తూరు నగర సమగ్రాభివృద్ధికి రూ.350 కోట్ల నిధులు ఇవ్వండి

**- సీఎంను కోరిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**
**- నిధుల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్‌కు సీఎంఓ ఆదేశం**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** అన్ని రకాలుగా వెనుకబడిన జిల్లా కేంద్రం చిత్తూరు నగర సమగ్రాభివృద్ధికి రూ.350 కోట్ల నిధులను కేటాయించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విన్నవించారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని కలిసి చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వారీగా నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందించారు. రెండు లక్షల పైగా జనాభా ఉన్న చిత్తూరు నగరం, విలీన పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. నగర పరిధిలోని 50 డివిజన్లలో నీటి సరఫరా పైపులైన్ల కోసం రూ.45 కోట్లు, నగరపాలక పరిధిలోని అన్ని డివిజన్ల పరిధిలో అంతర్గత సీసీ, బీటి రోడ్ల నిర్మాణం కోసం రూ.90 కోట్లు, నగర పాలక పరిధిలోని 50 డివిజన్లలో మురుగునీటి కాలువల నిర్మాణానికి రూ.70 కోట్లు,నగరం లోని పార్కుల సుందరీకరణ కోసం రూ.12 కోట్లు,నగర పరిధి లోని చెరువులను పటిష్టత, అభివృద్ధి చేయడం కోసం రూ.10కోట్లు,నగర పాలక పరిధిలోని ప్రధాన రహదారుల్లో ఫుట్ పాత్ ల నిర్మాణానికి రూ.10 కోట్లు, నగర పాలక పరిధిలో ఆధునిక విద్యుత్ దీపాలు, సెంట్రల్ లైటింగ్, హై-మాస్ట్ లైట్ల ఏర్పాటుకు రూ.10 కోట్లు,పాత కూరగాయల మార్కెట్ను ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్, నాన్ వెజ్ మార్కెట్ గా అభివృద్ధి చేయడానికి రూ.3 కోట్లు,పాత బస్టాండ్ వద్ద ఆధునిక షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.100 కోట్లు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే వినతిపై స్పందించిన సీఎం మేరకు చిత్తూరు నగర సమగ్ర అభివృద్ధి పనులు, నిధులు కేటాయింపుపై అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు. ముఖ్యమంత్రి కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ లేఖ రాశారు. చిత్తూరు సమగ్ర అభివృద్ధి కోసం నిధుల కేటాయించాలని ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ముఖ్యమంత్రిని కోరడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.






## పార్కుల్లో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టండి

**- నీటి సాంద్రత పరీక్షలు తప్పక నిర్వహించండి**
**- కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలో ప్రజలకు ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తున్న పార్కుల్లో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలోని వినాయక సాగర్ లో పారిశుద్ధ్య పనులను, తాగునీటి సాంద్రత పరీక్షలను గురువారం ఇంజినీరింగ్, హెల్త్ అధికారులతో కలసి కమిషనర్ తనిఖీ తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినాయక సాగర్ లో నీటి పై పేరుకు పోయిన చెత్త ను తొలగించాలని, అలాగే వాకింగ్ ట్రాక్ పరిసర ప్రాంతాల్లో ప్రతిరోజూ చెత్త తొలగించాలని అధికారులను ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులను నియమించి ప్రత్యేకంగా నిత్య పర్యవేక్షణ చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వాకర్స్ తెలిపిన సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆటోనగర్, తదితర ప్రాంతాల్లో నీటి సాంద్రత పరీక్షలను తనిఖీ చేశారు. నగరంలో ఎక్కడ కలుషిత నీరు అనే మాట రాకూడదని, ప్రతి రోజూ తప్పకుండా నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. రమణ, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, ఏ.ఈ.కామ్. ప్రతినిధులు బాలాజి, అనిల్, తదితరులు ఉన్నారు.



## గోవిందప్ప కుటుంబం కిడ్నాప్ కేసులో ఏడుగురి నిందితుల అరెస్ట్

**: కుప్పం ఇంచార్జి డిఎస్పీ ప్రభాకర్**



**శాంతిపురం మేజర్‌న్యూస్:** రామకుప్పం మండ లంలో ఇటీవల గోవిందప్ప కుటుంబ సభ్యులను కిడ్నాప్ చేసిన కుప్పం పోలీసులు ఛేదించారు. ఈ ఘటనకు సంబంధించి ఇంచార్జి డిఎస్పీ ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కుప్పం రూరల్ సీఐ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో బృందాలుగా ఏర్పడి కిడ్నాప్ కేసును చేదించారని తెలిపారు. కిడ్నాప్ కు పాల్పడిన ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మరో ఐదుగురు పరారీలో ఉన్నారని తెలిపారు. కిడ్నాప్‌కు వినియోగించిన 3 కార్లను సీజ్ చేయడం జరిగిందన్నారు. రైస్ పుల్లింగ్‌లో రూ.100 కోట్లు గోవిందప్ప కుటుంబసభ్యులకు వచ్చాయనే గోవిందప్ప కుటుంబసభ్యులను కిడ్నాప్ చేశామని పోలీసుల విచారణలో నిందితులు తెలిపినట్లు తెలిపారు.కాగా రైస్ పుల్లింగ్ అనే విషయం అపోహ మాత్రమేనని తెలిపారు. త్వరలోనే పరారీలో ఉన్న ఐదుగురిని అరెస్ట్ చేస్తామని తెలిపారు. అరెస్టయిన నిందితులపై కడప జిల్లా సందేపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసులున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐలు నరేష్ శ్రీనివాసులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యథేచ్ఛగా బస్ స్టాప్, సర్వీస్ రోడ్డు అంచుల ఆక్రమణ..!

**వ్యాపారుల వల్ల ట్రాఫిక్‌లో నరకం చూస్తున్న జనం**
**- పట్టించుకోని సంబంధిత అధికారులు**

తడ బస్టాండ్ ఇరువైపుల చిరు వ్యాపారులు ఇష్టారా జ్యంగా వ్యవహరిస్తున్నారు. సర్వీసు రోడ్డు పైనే అడ్డదిడ్డంగా బండ్లు, కొట్లు పెట్టి వ్యాపారాలు చేస్తున్నారు.ఒకరినొకరు పోటీతత్వం వల్ల మా దుకాణమే కనిపించాలనే రీతిలోవ్యాపారులు రోడ్డుపైనే దుకాణం పెట్టేస్తున్నారు. దీంతో ఆ మార్గంలో వెళ్లే పాదచారులు, ద్విచక్ర వాహనదారులు, ట్రాఫిక్ కు ఇబ్బందులు గురవుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. నిత్యం ఈ మార్గంలో అధికారులు, రాజకీయ నాయకులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడంతో స్థానికుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



**జామ్ జామ్ ట్రాఫిక్ జామ్..**

శ్రీ సిటీ మాంబట్ సెజ్‌ల వల్ల రోజు రోజుకి తడ పట్టణ జనాభా పెరగడం. దీనికి తోడు వాహనాల సంఖ్య కూడా పెరుగుతున్నాయి. ప్రధానంగా ట్రాఫిక్ సమస్య జటిలంగా మారింది. దీనికి తోడు అగ్నికి ఆజ్యం పోసినట్లుగా కొంతమంది వ్యాపారులు ఆక్రమణలవలన రహదారులు, అంతర్గత రోడ్లు కుచించుకుపోయాయి. ప్రధానంగా తడ బజార్ జాతీయ రహదారి ఇరువైపులా నుంచి నేషనల్ హైవే అధికారులు బస్టాపులను నిర్మించారు చెన్నై వైపు నుంచి నెల్లూరు వైపు రహదారికి ఇరువైపులా ఈ సమస్య నెలకొంది. ఈ బస్టాండ్ వద్ద ఉన్న వ్యాపార దుకాణ దారులైతే అయితే మరీ రహదారిపైకి వచ్చేశారు. ప్రజలు నిలబడి బస్సులు ఎక్కాల్సిన ప్రదేశంలో ఓపక్క చేపల మార్కెట్‌గా మరోపక్క కూరగాయల మార్కెట్‌గా విస్తరించి పోయి ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు . వీటిని పర్యేవిక్షించాలిసిన ఎన్ హెచ్ ఐ అధికారులు కానీ, టోల్ ప్లాజా అధికారులు గానీ వీటిపై దృష్టి పెట్టకపోవడంతో బస్సులు నిలవాల్సిన చోట నిలవకుండా జాతీయ రహదారిపై నిలుస్తుండడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. బస్టాండ్ ఆవరణం అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రయాణికులు రోడ్డుపై నిలబడి బిక్కు బిక్కుమంటున్నారు.

**రోడ్డుకు అడ్డంగా దుకాణాలు, చెత్త..**

దుకాణంలో కొనుగోలు చేసేందుకు వచ్చే వారు ప్రధాన రహదారి పైన



నిలబడాల్సిన పరిస్థితి తలెత్తటంతో నిత్యం రద్దీగా ఉండే ఆ ప్రాంతంలో ప్రమాదాలకు నిలయంగా మారింది. సర్వీస్ రోడ్డులోనే ఈ దుకాణదారులు చెత్తను రోడ్డుపై వేయడంతో ఆవులు ఆ చెత్త కోసం వచ్చి నిలబడడంతో ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. దుకాణాలు పక్కనే ఇటు చెన్నై అటు నెల్లూరు వెళ్లే మార్గం కావటం రోడ్డు మీదకు వచ్చే వారికి ఈ దుకాణాలు అడ్డంగా ఉండటంతో రోడ్డు దాటే వారికి వివిధ రకాల వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. అదేవిధంగా రహదారికి ఇరువైపులా ఇదే సమస్య తీవ్ర స్థానికులను వేధిస్తుంది.ఆ మార్గంలో ఎదురెదురు వాహనాలు రాకపోకలు సాగించాలంటే వాహన చోదకులు భయాందోళన గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇరువైపులా ప్రాంతాల్లో నెలకొన్న ఈ జఠిలమైన సమస్యను పరిష్కరించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

**- తడ, మేజర్‌న్యూస్**

# కార్యదీక్షలో ఓ లెజెండ్ షేక్ ఫజులుల్లా




నాయుడుపేట పట్టణంలో పనితీరును మెరుగు పరిచేందుకు అలుపెరగని యోధుడిలా అడుగు ముందుకు వేస్తూ నాయుడుపేట పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. అవినీతికి తావు లేకుండా తమ సిబ్బందితో పరిపాలనను పరుగులు పెట్టిస్తున్నారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులను వచ్చిన ఫిర్యాదులను తక్షణమే స్పందించి ఏ రోజు లోపల పరిష్కారం అవుతుందో కొన్ని తేదీలను ఖరారు చేయించి సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఆచరణకు సాధ్యం కానీ సమస్యలపై ప్రజలకు ఎండార్స్మెంట్ ఇచ్చి క్లుప్తమైన సమాచారాన్ని తీసుకువస్తే తమ సమస్యలకు పూర్తి న్యాయం చేయగలిగే విధంగా సిబ్బందిని ప్రోత్సహిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి పూర్తిగా కార్యాలయ నిర్వహణ సిబ్బంది పనితీరును అంచనా వేసి ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను చైర్మన్, కౌన్సిలర్లు, చేసిన తీర్మానం ద్వారా ఏ ఏ పనులకు ఎంత ఖర్చు పెట్టాలో ప్రతి పైసా కి లెక్కలు ఉండే విధంగా రికార్డులో నమోదు చేయాలని సిబ్బందని ఆదేశిస్తూనే వారంలో రెండు మూడు దపాలలో తనిఖీలు నిర్వహించి స్వయంగా పనులను ఆయన పర్యవేక్షిస్తూ ముందుకు సాగుతున్నారు. మున్సిపల్ పట్టణ పరిధిలో ఎక్కడ చెత్త నిలువలను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించి పారిశుధ్య నిర్మూలనకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. అలాగే త్రాగునీటి సరఫరాకు అంతర్యాయం కలగకుండా నీరు ట్యాంకులను శుభ్రం చేసి బ్లీచింగ్తో శుభ్రం చేసి పడకుండా ప్రజలు వ్యాధులు బారిన పడకుండా తగు జాగ్రత్తలను తీసుకుంటున్నారు. అభివృద్ధి పరిపాలనను ఒకే దృష్టితో చూస్తూ సిబ్బంది సమన్వయంతో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని ప్రతి వార్డులో పర్యవేక్షిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నది తన సంకల్పమని" నేటి దినపత్రిక సూర్య "ప్రతినిధితో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

**-ప్రజలందరి సహకారంతోనే అభివృద్ధి: కమిషనర్. ఫజులుల్లా**

ప్రజలందరి సహకారంతోనే నాయుడుపేట పట్టణం అభివృద్ధి పరిసరాల పరిశుభ్రత మెరుగుపడుతుందని నాయుడుపేట పురపాలక సంఘం కమిషనర్ షేక్. ఫజులుల్లాఅన్నారు. పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉంటూ మున్సిపల్ అధికారులకు సహకరించాలని సూచించారు. సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే పారిశుధ్యం మెరుగ్గా ఉండాలన్నారు. పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. పట్టణంలో చేపడుతున్న నూతన ఆవిష్కరణలపై నేటి దినపత్రిక సూర్య ప్రతినిధితో

-మున్సిపల్ కమిషనర్ షేక్. ఫజులుల్లాతో ప్రత్యేక ఇంటర్వ్యూ..

-పరిసరాల పరిశుభ్రతకు మీరు ప్రత్యేకంగా తీసుకుంటున్న చర్యలు ఏంటి.

-కమిషనర్:పట్టణంలోని అన్ని ప్రాంతాలలో కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచడం, రోడ్లపై పడి ఉన్న చెత్తను తీసివేయడం, ముఖ్యంగా చెత్త వాహనాల ద్వారా ప్రతి ఇంటి వద్ద చెత్తను సేకరించడం వంటివి చేపడుతున్నాం.

-పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారా.

-కమిషనర్:పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అనునిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశాం. పురపాలక సంఘం తరపున చేపడుతున్న ప్రతి కార్యక్రమంలోనూ పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.



పురపాలక సంఘం సూచనలను అధిగమించిన వారికి జరిమానా విధిస్తామని హెచ్చరించడం జరిగింది.

- ఇంతవరకు ఎవరికైనా జరిమానాలు విధించారా.?

-కమిషనర్:ప్రజలు ఎవరైనా రోడ్లపై చెత్త పడేస్తే పెద్ద మొత్తంలో జరిమానాలు



విధిస్తామని హెచ్చరికలు జారీ చేయడం జరిగింది. ఇంతవరకు ఆ హెచ్చరికలను అమలు చేయవలసిన పరిస్థితి ఏర్పడలేదు. ముఖ్యంగా నాయుడుపేట పురపాలక సంఘం అధికారులు సమన్వయం పాటిస్తూ ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నాం. ఎవరైనా రోడ్లపై చెత్త పడేస్తే తప్పకుండా పురపాలక సంఘం హెచ్చరికలను అమలు చేస్తాం.

-పట్టణ అభివ ద్ధికి పురపాలక సంఘం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలు ఏంటి:

- మున్సిపల్ కమిషనర్:పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంలో భాగంగా డ్రైనేజీలు, రోడ్ల, మరుగుదొడ్ల నిర్మాణం, పార్కులను అభివ ద్ధి చేయడం, రోడ్ల విస్తరణ వంటి కార్యక్రమాలపై ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రభుత్వానికి పంపడం జరిగింది. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైన వెంటనే పనులను ప్రారంభిస్తాం.

-పురపాలక సంఘం ఆదాయ వనరులను పెంచుకోవడానికి మీరు చేపడుతున్న చర్యలు ఏంటి.?

-కమిషనర్: ఆదాయ వనరులను పెంచుకోవడానికి పట్టణ పరిధిలోని పన్నులను పెంచడం వంటివి చేయకుండా ఇప్పటికే ఉన్న పాత గ హాలను సర్వే చేసి, పురపాలక సంఘం నియమ నిబంధనల ప్రకారం వాటన్నింటినీ పన్నుల పరిధిలోనికి తీసుకురావడం. పట్టణ పరిధిలో నూతన నిర్మాణాలకు తప్పనిసరిగా పురపాలక సంఘం అనుమతులు తీసుకునేలా జాగ్రత్తలు వహించడం వంటివి చేస్తున్నాం.

-అభివృద్ధికి ఏ విధంగా అడుగులు వేస్తున్నారు.

-కమిషనర్: నాయుడుపేట పట్టణ అభివ ద్ధికి పురపాలక సంఘం పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలించి నిధులను మంజూరు చేస్తే పట్టణ అభివ ద్ధిని పూర్తి చేసి, ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పిస్తాం. మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తాం. అంటూ చెప్పుకొచ్చారు. నాయుడుపేట పట్టణాన్ని రానున్న రోజుల్లో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆశిద్దాం.

**- నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్**

# 8 ఎర్రచందనం దుంగలు స్వాధీనం : ఇద్దరు అరెస్టు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** రాజంపేట సమీపంలోని ఎస్ఆర్.పాలెం సెక్షన్ లో ఎనిమిది ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని,ఇద్దరు ముద్దాయిలను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు.టాస్క్ ఫోర్సు ఇన్చార్జి,తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు రూపొందించిన కార్యాచరణ మేరకు,టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ పర్యవేక్షణలో డీఎస్పీ జి.బాలిరెడ్డి మార్గనిర్దేశంలో కడప సబ్ కంట్రోల్ లోని ఆర్ఐ ఎం.చిరంజీవులకు చెందిన ఆర్ఎస్ఐ పి.నరేష్ టీమ్,ఎఫ్ బీఓ జి.కిరణ్ కుమార్ తో




కలిసి అన్నమయ్య జిల్లా రాజంపేట పరిధిలోని ఎస్ఆర్ పాలెం సెక్షన్ లో కూంబింగ్ చేపట్టారు.రోళ్లమడుగు బీట్ వద్ద ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తున్న వారిని చుట్టుముట్టారు.వారిలో కొందరు పారిపోగా ఇద్దరు పట్టుబడ్డారు.వారిని తమిళనాడుకు చెందిన వారుగా గుర్తించారు.వారి నుంచి 8ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించగా,సిఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఏనుగుల బారినుండి పంటలను సంరక్షించాలి - ఎమ్మెల్యే అమర్



పలమనేరు, మేజర్ న్యూస్: పలమనేరు నియోజకవర్గం లోని ఏనుగుల దాడిలో పంట ప్రాణ నష్టం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు గురువారం అసెంబ్లీలో పలమనేరు నియోజకవర్గ శాసనసభ్యులుఎన్. అమర్నాథరెడ్డి నియోజకవర్గ రైతుల సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గతంలోనేఅటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికిఈ ప్రాంత సమస్యలనుదృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.ఇటీవల రైతులు పండించినపంటలనుఏనుగులు రాత్రిపూటధ్వంసం చేయడమేపంట పొలాలను కాపాడడం కోసంఅక్కడ నిద్రిస్తున్న రైతులనుచంపడం జరిగిందన్నారు.అలాంటి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అదేవిధంగాపంట నష్టపోయిన రైతులకు కూడా మెరుగైన పారితోషకం అందించాలని కోరారు.

# అబద్ధాలు చెప్పడం ఇకనైనా మానుకో జగన్ రెడ్డి

**-11 సీట్లకు పరిమితమైనా నీ తీరు మారలేదు**

**-శాప్ చైర్మన్ అమ్మిని రవి నాయుడు**




**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** 2019 కి ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అవే అబద్ధాలు,ఐదేళ్ల ప్రభుత్వంలో ఉన్నప్పుడు అవే అబద్ధాలు,ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు ఛీ కొట్టి 11 సీట్లకు పరిమితం చేసినా తీరు మారకుండా ఇప్పటికీ అవే అబద్ధాలు చెప్పడం..పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి ఇకనైనా మానుకోవాలని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (శాప్) చైర్మన్ కమ్మిని రవి నాయుడు హితవు పలికారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..నిన్నటి రోజున జగన్ మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన తల్లిదండ్రులకు ఒక కొడుకుగా ఏమీ చేయలేదని,ఒక అన్నగా తమ్ముడు చెల్లెలను పట్టించుకోలేదని చెప్పడం ఆయన మూర?త్వానికి నిదర్శనం అన్నారు.1996లో చంద్రబాబు తండ్రి ఖర్జూరపు నాయుడు చనిపోయినప్పుడు సీఎం హోదాలో,తన తమ్ముడు రామ్మూర్తి నాయుడు ఎమ్మెల్యే హోదాలో తండ్రికి కర్మ క్రియలు శాస్త్రం ప్రకారం చేశారని, అలాగే 2005లో తల్లి అమ్మన్నమ్మ చనిపోయిన సందర్భంలో కూడా ఒక కొడుగ్గా చేయాల్సిన పనులన్నీ అప్పుడు చంద్రబాబు దగ్గరుండి చేశారని ఫోటోలను మీడియాకు ప్రదర్శించారు.అప్పుడు జగన్ చిన్న పిల్లవాడని,అతనేమైనా నారావారి పలికొచ్చి దగ్గరుండి చూశాడా? ఏది చెప్పినా ప్రజలను నమ్మతారని ఇష్టం వచ్చినట్లు అబద్ధాలు చెప్పడం జగన్‌కు తగదన్నారు. నిజమైన ప్రతిపక్ష నాయకుడు అంటే.. ప్రజల పక్షాన నిలబడి ప్రజల సమస్యలను శాసనసభలో ప్రస్తావించి సమస్య పరిష్కార దిశగా ప్రయత్నం చేయాలని అన్నారు. అలాకాకుండా 11 సీట్లకే తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని, లేకుంటే తాను అసెంబ్లీకి రానంటూ అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించిన మూర్ఖుడు జగన్ అని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి ఇంట్లో ఏమి జరిగినా దానికి చంద్రబాబు, టిడిపి కారణమని చెప్పడం అలవాటుగా మారిందని మండిపడ్డారు.మీ సొంతూరులో సొంతం చిన్నాన్నను సొంత మనుషులే చంపి బాత్రూంలో పడేస్తే దానికి నారాసుర రక్త చరిత్ర అని చంద్రబాబును నిందించారు. సొంత చెల్లిని తల్లిని ఇంటి నుండి తరిమేసిన ఘనుడు జగన్ అని చిత్రీకరించారు. వివేకానంద రెడ్డిని చంపమని చంద్రబాబు చెప్పారా? తల్లి విజయమ్మను వైసీపీ గౌరవాధ్యక్షురాలుగా తొలగించాలని, జైల్లో ఉన్నప్పుడు వేలాది కిలోమీటర్లు పాదయాత్ర చేసిన చెల్లెలు షర్మిలకు ఏ పదవి,అలాగే ఆస్తిలో భాగం ఇవ్వద్దని చంద్రబాబు చెప్పారా అంటూ ధ్వజమెత్తారు.సొంత తల్లిని, ఇద్దరు చెల్లెళ్లను సోషల్ మీడియా వేదికగా నీ కార్యకర్తలు వినలేని భాషలో తిట్టినా నువ్వు పట్టించుకోలేదు.

## ప్రకృతి వ్యవసాయంపై అధ్యయనం

**- వివిధ దేశాల నుండి సుమారుగా 50 మంది హాజరు**



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతిపురం మండలం, కుప్పం, రామకుప్పం మండలలో చేస్తున్న, సమీకృత వ్యవసాయ పంటలను మామిడి తోటలో 18 రకాల ఆర్ డి ఏస్ మోడల్, మునగ తోటలో వేసుకున్న అంతర పంటలు ఆకుకూరలు, కూరగాయలు సాగు చేస్తున్న రైతుల యొక్క పొలాలను పరిశీలించడం కోసం వివిధ దేశాల నుండి సుమారు 50 మంది నిపుణులు ఈనెల 29 తేదీన హాజరవుతారని ఎపిసిఎన్‌ఎఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ వాసు, సీనియర్ లీడ్ చంద్రశేఖర్ తెలిపారు శుక్రవారం రైతుల పొలాలు సందర్శించారు ఈ హాలో కార్యక్రమంలోఎన్ ఎఫ్ ఎం టి షఫీ, నాగరాజ రాజేశ్వరి, మండలంలోని ఏపీసీఎన్‌ఎఫ్ సిబ్బంది రెడ్డమ్మ , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా



**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని రైతులకు రైతు సేవ కేంద్రాలలో యూరియా రైతులకు అందుబాటులో ఉన్నట్లు పాతివరాపురం రైతు సేవా కేంద్రం ఎంపీ ఈవో అనిత తెలిపారు. పాతగరాపురం రైతు సేవ కేంద్రంలో 200 బస్తాల యూరియా కోరమండల్ రైతులకు అందుబాటులో ఉంది. 45 కిలోలు బస్తా ధర రూ. 266.50లతో రైతులకు అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. వ్యవసాయ అధికారి షణ్ముగం ఆధ్వర్యంలో ఈ విషయంపై రైతులకు అవగాహన కలిగిస్తున్నారు. రైతు సేవా కేంద్రాలలో ఉన్న యూరియా ను సద్వినియోగం చేసుకోవాలని అనిత కోరారు. అవసరమైతే మళ్లీ రైతులు కోసం మరింత యూరియాను తెప్పించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. గ్రామంలో యూరియా అందుబాటులో ఉండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నాం కాలువల్లో పుణ్యస్నానం ఎన్నో జన్మల పాప హరణం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** నాం కాలువలో పుణ్యస్నానాం ఎన్నో జన్మల పాప హరణం అని ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామి గురువారం కార్తీకమాసం రామచంద్రపురం మండలం నెన్నూరు పంచాయతీ కొత్తనెన్నూరు దగ్గర ఉన్న నాం కాలువలో పుణ్యస్నానాం చేశారు. అనంతరం కాలువలో దీపారాధన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతాప్ స్వామి మాట్లాడుతూ సాక్షాత్తు కలియుగ దైవం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారు పద్మావతి అమ్మవారిని పరిణయం ఆడి ముక్కోటి వద్దకు వెళ్ళుచు ఈ యొక్క నాం కాలువల్లో స్నానం ఆచరించి తిరునామం తీసుకున్నారు. తిరునామం తీసుకున్న కారణంగా ఈ కాలువకు నాం కాలువగా పేరుగాంచింది. సాక్షాత్తు స్వామివారి ఈ కాలంలో స్నానం ఆచరించడం చేయడం వల్ల ఈ యొక్క కాల్వ ఎంతో పవిత్రమైన కాలువ అన్నారు. అటువంటి నామ కాలువలో పుణ్యస్నానం చేయడం ద్వారా ఎన్నో జన్మల పాప హరణం జరుగుతుందన్నారు. ఈరోజు ఈ కాలంలో స్నానం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.

## చెరువులో బోల్తాపడ్డ మద్యం లారీ : డ్రైవర్‌కు గాయాలు

**- ఘటన స్థలానికి పరిశీలించిన తడ పోలీస్ శాఖ, సూళ్లూరుపేట ప్రొభిషన్, ఎక్సైజ్ శాఖ అధికారులు**



**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అక్కంపేట గ్రామ సమీపంలో జోడి చెరువులో పాండిచ్చేరి నుండి విశాఖపట్నం కు వెళ్లే మద్యం(బీరు) లారీ అదుపుతప్పి చెరువులో బోల్తా పడింది. డ్రైవర్ కె సేటు నిద్రపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని, డ్రైవర్ కాలుకు గాయం కావడంతో 108 వాహనంలో సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న తడ ఎస్సై కె కొండప్ప నాయుడు తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మద్యం దోపిడీ జరగకుండా తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం సూళ్లూరుపేట ప్రొవిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సై ఏవీ సురేష్ కుమార్ కూడా తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని అక్కడ పరిస్థితిని పరిశీలించారు ఈ మద్యం విలువ రూ.10,62,720ల ఉంటుందని ప్రొబిషన్, ఎక్సైజ్ ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తడ ఎస్సై తెలిపారు.

## టాస్క్ ఫోర్స్‌ను సందర్శించిన పీసీసీఎఫ్




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** అటవీ శాఖ పీసీసీఎఫ్ (విజిలెన్స్) డాక్టర్ ఎస్ఎస్.శ్రీధర్ గురువారం టాస్క్‌ఫోర్స్ (ఆర్ఎస్ఏ ఎస్టీఎఫ్) కార్యాలయాన్ని సందర్శించారు. ఆయనకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పనితీరు గురించి పీసీసీఎఫ్ కు ఎస్పీ వివరించారు. కూంబింగ్,ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు,చెక్ పోస్టులు పనితీరు గురించి విసదీకరించారు. ఇంకా టాస్క్ ఫోర్స్ కు కావలసిన డ్రోన్ కెమెరాలపై చర్చించారు. ఈ సమావేశంలో తిరుపతి సీసీఎఫ్ సి.సెల్వం,డీఎఫ్ఓ పి.వివేక్,ఏసీఎఫ్ శ్రీనివాస్,టాస్క్ ఫోర్స్ డీఎస్పీ జి.బాలిరెడ్డి గారు,ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి,సీఐ సురేష్ కుమార్, ఎస్సై రఫీ,ఎఫ్ఆర్ఓ లు మురళి,ప్రేమ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి బస కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని పట్నూల్ వీధిలో గల రాత్రి బస కేంద్రం (నైట్ షెల్టర్) ను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం రాత్రి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కేంద్రంలో కల్పిస్తున్న మౌళిక వసతులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న పలువురిని పలకరించి ఎక్కడ నుండి వచ్చారు, వసతీ కేంద్రంలో అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. కేంద్రంలో బస చేస్తున్న వారికి అందించే భోజనాన్ని కమిషనర్ రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కమిషనర్ మాట్లాడుతూ కేంద్రంలో నాణ్యమైన భోజన వసతి, వైద్య సదుపాయాలు బాగా ఉండేలా చూడాలన్నారు. అలాగే మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మంచాలు, బెడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఇక్కడ బస చేస్తున్న వారికి ఎటువంటి జబ్బులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, మెప్మా సి.ఎం.ఎం. కృష్ణవేణి, హెరీప్ సంస్థ ప్రతినిధి కవిత, తదితరులు ఉన్నారు.

## కిలో గంజాయి స్వాధీనం : ఒకరి అరెస్ట్

**- గంగవరం సీఐ ప్రసాద్**



**పలమనేరు, మేజర్ న్యూస్:** ఒక కేజీ గంజాయి స్వాధీనం ఒకరు అరెస్ట్ అయిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. గంగవరం సీఐ ప్రసాద్ కథనం మేరకు వివరాలు ఎలా... గంగవరం మండలంలోని సామ రాజు పల్లె గ్రామానికి చెందిన హరికృష్ణ వద్ద ఒక కేజీ గంజాయి, మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అదేవిధంగామరొక వ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇందులో హరికృష్ణను అరెస్టు చేసే రిమాండ్ తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ సురేంద్ర తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్‌లో దొంగ పట్టాలు, అక్రమాల అంతు తేలుస్తాం

**- తహశీల్దార్ లక్ష్మీనారాయణ**




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో అక్రమాలు అంతు తెలుస్తామని. దొంగపట్టాలు విచ్చలవిడిగా రాజ్యమేలుతున్నా యని, వాటి భరతం పడతామని తహశీల్దార్ లక్ష్మీనారాయణ గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్ నగర్ కాలనీలో చోటు చేసు కున్న ఆక్రమణలపై ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో సెప్టెంబర్ నెలలో 54 బృందాలుగా ఏర్పడి సమగ్ర సర్వేకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. సర్వే సందర్భంగా రాజీవ్ నగర్లో 6,300 ఇళ్ల స్థలాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా 2వేల మందికి పైగా పట్టాలు పొందిన లబ్ధిదారులు ఆచూకీ లభించలేదన్నారు. రికార్డులను సర్వే అనంతరం సమగ్రంగా పరిశీలించి ఆ మేరకు నిర్ధారణకు వచ్చినట్లు చెప్పారు. ప్రభుత్వం ద్వారా ఇంటి పట్టాలు పొందిన లబ్ధిదారులు తమ స్థలాలు ఆక్రమణకు గురైనా..నిర్మాణ పనులు చేపకట్టకపోయినా. వివ రాలను ఈనెల 30వ తేదీ ఆఖరి గడువు లోపల సమర్పించాలని కోరా రు. లేనిపక్షంలో అనర్హత వేటు వేయాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధికా రులకు సహకరించి తమ స్థలాలను కాపాడుకోవాలన్నారు. వివరాల సేకరణకు కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారన్నారు.

## ఎన్‌పిసిఐ లింకును యాక్టివ్ చేసుకోవాలి



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండ లంలోని ఎన్‌పిసిఐ ఇన్ ఆక్టివ్‌లో ఉన్న వారందరూ ఎన్‌పిసిఐ లింకును యాక్టివ్ చేసుకో వాలని వాకాడు ఎంపీడీవో పీఎం అన్న పూర్ణ రావు అన్నారు. గురు వారం మండల పరిషత్ కార్యాల యంనందు మండలంలో ఉన్న పోస్టల్ సిబ్బందితో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలం లోని పెండింగ్ ఉన్న ఎన్‌పిసిఐ లింక్ ఇన్ యాక్టివ్ లబ్ధిదారులకు పోస్ట్ ఆఫీస్ సిబ్బంది ద్వారా అన్ని సచివాలయంలోని ఎన్‌పిసిఐ లింకును యాక్టివ్ చేస్తారని తెలిపారు. ఈనెల 26 తేదీ నుండి మండలంలోని అన్ని సచివాలయాల్లో ఎన్పీసీఐ క్యాంపు జరు గుతుందని, ఈ క్యాంపు ద్వారా ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ పోస్ట్ సూపర్ ఇండెంట్ మణి కందన్, పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక ఎమ్మెల్యే మంజునాథ్‌కు ఆహ్వానం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యే మంజునాథ్ కు, డాక్టర్ ఆకులు గజేంద్రప్రసాద్‌కు డిసెంబర్ 1వ తేదీ జరిగే మీడియా ఫెడరేషన్ సమావేశానికి చిత్తూరు జిల్లా మీడియా ఫెడరేషన్ కన్వీనర్ బాలాజీ యాదవ్, మాజీ ఉదయం విలేఖరి సోమశేఖర్ నాయుడు, పెద్దపంజాణి ఆంధ్రప్రభ విలేకరి రెడ్డి ప్రసాద్, గంగవరం ఆంధ్రప్రభ విలేఖరి మోహన్, పలమనేరు టౌన్ సూర్య విలేకరి అనిల్ యాదవ్, కర్ణాటక ఎమ్మెల్యే మంజునాథ కు సేలవ కప్పి పండ్లు అందించి మీడియా ఫెడరేషన్ సమావేశానికి హాజరుకావాలని ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## గోకులం నిర్మాణాలు వేగవంతం చేయండి

**- డ్వామా పిడి రవికుమార్**

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** గోకులం నిర్మాణాలను వేగవంతం చేయా లని డ్వామా పిడి ఎ.రవికుమార్ అధికారులను ఆదేశించారు. మండలంలోని బట్టందొడ్డి, మాదనపల్లి గ్రామపంచాయతీలలో జరుగుతున్న గోకులం షెడ్డుల నిర్మాణపనులను గురువారం జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథకసంచాలకులురవికుమార్ పరిశీలించారు. క్షేత్రస్థాయి సిబ్బంది గోకులం షెడ్డుల నిర్మాణంలో రైతులను సంప్రదించి నిర్మాణాలను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. అనంతరం పెద్దపంజాణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో క్షేత్రస్థాయి సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఉపాధి హామీ పనులలో ఎలాంటి అవకతవలకు తావులేకుండా నిర్వహించాలని, గోకులం షెడ్డులను నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేసుకోవాలని ఈ మేరకు రైతులకు అవగాహన కలుగజేయాలని ఆయన ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. పెద్దపంజాణి మండలానికి 175 గోకులంషెడ్లు మంజూరు అయ్యాయని, అయితే 70 మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని, ఇంకా ప్రారంభం కాని వాటిని వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ, ఉపాధి హామీ ఎపిఓ మురుగేషన్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ నాగమణి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడామంత్రికి బిజెపి నేతల స్వాగతం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల శాఖ సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సేకి బిజెపి నేతలు ఘన స్వాగతం పలికారు. తిరుపతి పర్యటనలో భాగంగా గురువారం తాజ్ హోటల్ కు చేరుకున్న కేంద్రమంత్రికి బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించి శ్రీవారి చిత్రపటాన్ని బహూకరించారు. బిజెపి సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, మల్లారపు రవిప్రసాద్, టి.సుబ్రహ్మణ్యం రెడ్డి, పాటి బండ మురళి, జనార్ధన్ రెడ్డి సత్కరించిన వారిలో ఉన్నారు.

## కాణిపాకం వరసిద్ధుని సేవలో ప్రధాన ఆలయ పునఃనిర్మాణ దాతలు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని బుధవారం ఉదయం కాణిపాకం ప్రధాన ఆలయ పున:నిర్మాణ దాతలు వెండి వాకిలి, బంగారు వాకిలి, నిర్మాణ దాతలు ఐకా రవి, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ తదితరులు, స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి ఆలయ అధికార్లుఆలయ సంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. అనంతరం వారికి స్వామిదర్శన ఏర్పాటుచేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను శేషవస్త్రాలు, చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు. ఈ కార్యక్రమంలో ఈఈ వెంకటనారాయణ, సూపరింటెండెంట్ కోదండపాణి, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, ఆలయ ఇన్‌స్పెర్లు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ స్పీకర్‌ని కలిసిన మాజీ ఎమ్మెల్యే



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ సి అయ్యన్నపాత్రుడుని మాజీ ఎమ్మెల్యే ఆర్ గాంధీ గురువారం కలిశారు. విజయవాడలోని వెలగపూడిలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడిని కలిసి అభినందనలు తెలిపారు. అదేవిధంగా డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును కలిసి అభినందించారు.

## భర్త ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు



**గూడూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని వెందోడు గ్రామానికి చెందిన యనమల వెంకటేశ్వర్లు రెండు రోజులుగా కనిపించడం లేదని భార్య గురువారం గూడూరు రూరల్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. సోమవారం ఉదయం ఇంటి నుండి వెళ్లిన భర్త ఇంటికి తిరిగి రాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. అన్ని చోట్ల వెతికి తమ బంధువులు ఇళ్లకి వెళ్ళాడేమో అని విచారించామన్నారు. భార్య యనమల వెంకట రమణమ్మ ఫిర్యాదు పై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సిమెంట్ రోడ్లు వేశారు... కాలువలు మరిచారు..!



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని చదల పంచాయతీ చెర్లోపల్లి గ్రామం నందు వీధుల్లో సిమెంట్ రోడ్లు వేశారు డ్రైనేజ్ కాలు తీయడం మరిచారు మురికి నీరు అంతా రోడ్లపై ప్రవహిస్తుంది ఊరు అపరిశుభ్రంగా తయారవుతున్నదిఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెర్లోపల్లి గ్రామంలో డ్రైనేజ్ కాలువలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బోయకొండ బాధితులకు న్యాయం చేయాలి

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం అభివృద్ధి పేరుతో చిరు వ్యాపారస్తులకు అన్యాయం చేసిన వారికి న్యాయం చేయాలని గురువారం శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం బాధితులు కమిటీ సమావేశంలో సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు, మండల సిఐటియు అధ్యక్షులు డాక్టర్ చంద్ర లు మాట్లాడుతూ 2019లో అక్రమంగా దౌర్జన్యంగా షాపులు ఇల్లు తొలగించిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. భక్తులకు గత 50 సంవత్సరాలుగా అనేక సేవలు అందిస్తున్న చిరువ్యాపారస్తులను అక్రమంగా తొలగించి వారికి అన్యాయం చేయడం ఏమిటని ప్రశ్నించారు.ప్రత్యామ్నాయం కల్పిస్తామని చెప్పి ఏర్పాటు చేయకపోవడం దారుణం అన్నారు.రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఎవరు భూమి ఎంత వుందో తేల్చకుండా బాధితులకు అన్యాయం చేయడందుర్మార్గం అన్నారు. 30 సంవత్సరాలుగా అక్కడే నివాసం ఉంటున్న వారికి కరెంటు, ఇంటి పనులు అన్ని ఉన్నాయని అలాంటి వారికి హక్కులు లేవని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. దేవస్థానం అధికారులు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశల వారీగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బోయకొండ బాధితుల కమిటీ నాయకులు పద్మ ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీయు ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా సుబ్బారావు నియామకం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాలకు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఆచార్య సిహెచ్ డివి సుబ్బారావు వైస్ ప్రిన్సిపల్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం విసి ఛాంబర్ లో ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకు వైస్ ప్రిన్సిపల్‌గా నియమించిన అధికారులకు సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## అనుబంధాలను గూర్చి మాట్లాడే అర్హత జగన్ మోహన్ రెడ్డికి ఉందా

### - జిల్లా టీడీపి నాయకులు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** కుటుంబ అనుబంధాలు, ఆత్మీయతల గూర్చి మాట్లాడే అర్హత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఉందా అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధులు సురేంద్ర కుమార్ వెంకటీల, సప్తగిరి ప్రసాద్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ పేర్కొన్నారు. గురువారం నగరం లోని స్థానిక జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అబద్ధాలు అసత్యాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లిదండ్రులు వారి అనుబంధం గూర్చి మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలస్ నుండి రికార్డింగ్ లైవ్ ద్వారా మీడియా లో తన చెల్లిని, తల్లిని తన కుటుంబ సభ్యుల గురించి అబద్ధాలు మాట్లాడుతున్నారని, చంద్రబాబుకు కూడా కుటుంబం ఉన్నదని చంద్రబాబు నాయుడు ఆయన తల్లిదండ్రుల ను ప్రజలకు ఏనాడైనా పరిచయం చేశారా, మూడు పూటల అన్నం పెట్టారా అని మతి భ్రమించి మాట్లాడుతున్న జగన్మోహన్ రెడ్డి పై సుమోటోగా పోలీస్ కేసు నమోదు చేసి మెంటల్ హాస్పిటల్ కు తరలించి అతని యొక్క మానసిక స్థితి పైన వైద్య పరీక్షలు చేయించాల్సిన అవసరం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. చంద్ర బాబు నాయుడు తల్లిదండ్రులు గౌరవప్రదమైన వ్యవసాయ కుంభానికి చెందినవారని, వ్యవసాయం చేసుకొని జీవనం సాగించిన కుటుంబం అదే విధంగా అన్నా చెల్లెలు అనుబంధాలతో సంక్రాంతి సందడిగా ప్రతి సంవత్సరం తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా తన సొంత ఊరు అయిన నారావారిపల్లెలో కుటుంబ సమేతంగా ఉత్సాహంగా ఆప్యాయత అనురాగాలను పంచుకొనే ఆదర్శ కుటుంబానికి చెందినవారు చంద్రబాబునాయుడన్నారు. ఇక నైన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా శాసనసభకు వెళ్లి ప్రజల సమస్యలను ప్రస్తావించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర టీడీపి పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మద్యం విక్రయించాలి

### - డిప్యూటీ కమిషనర్ విజయ్ శేఖర్



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** మద్యం దుకాణంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ విజయ శేఖర్ తెలిపారు. కార్వేటినగరం ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయి సారా అనాథరైజ్డ్ అవుట్లెట్స్ గురించి వివరించి గంజాయి లాంటి మత్తు పదార్థాలు ఇక్కడ వినియోగం ఉంటే ఎవరైనా దాని గురించి వివరాలు చెబితే గోప్యంగా ఉంచుతామని నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపడతాము అని ఇందుకోసం అన్ని డిపార్ట్మెంట్స్ వారితో మాట్లాడి చర్యలు తీసుకుంటాము అని గాంజాయ్ తాగిన అమ్మకాలు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఆంధ్ర తమిళనాడు సరిహద్దుల్లో దాడులు నిర్వహిస్తారన్నారు. ప్రక్క రాష్ట్రమైన తమిళనాడు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే దుకాణాలపై లైసెన్స్‌లు రద్దు చేస్తారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాటుసార తయారీ విక్రయాలు నిర్వహిస్తుంటే వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. తమకు సమాచారం గోప్యంగా ఉంచి, దాడులు నిర్వహిస్తారన్నారు. గంజాయి ఎవరైనా పంట వేసినట్లు తెలిస్తే ఆ రైతుపై కఠిన చర్యలు తీసుకొని పంట ధ్వంసం చేస్తామన్నారు. అనంతరం కార్యాలయంలో రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ శిరీష దేవి, ఎస్సైలు మోసెస్, శ్రావణ్ తేజ్, సిబ్బంది పాల్గొన్నారు.

## పెళ్లి మండపం గంగమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్‌గా కాసరం రమేష్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధం ఏడు గంగమ్మల జాతర పెళ్లి మండపం గంగమ్మ కమిటీ చైర్మన్‌గా కాసరం రమేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. అనంతరం మర్యాద పూర్వకంగా గంగమ్మ జాతర కమిటీ సభ్యులు శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కలంకారి వస్త్రంతో గంగమ్మ ప్రతిమతో సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో అద్భుతంగా జరుగుతున్నటువంటి వేడుకల్లో గంగమ్మ జాతర ఒకటి అని రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఈ జాతరకు ప్రత్యేక స్థానం ఉంది అని ఈ జాతర కోసం రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు విచ్చేస్తూ అమ్మవారి కృపకు పాత్రులు అవుతారన్నారు. నూతనంగా ఏర్పడినటువంటి కొత్త కమిటీని సన్మానించారు. కోశాధికారిగా విజయకుమార్. ఉపాధ్యక్షులుగా ధనుష్, కొండిశెట్టి పెంచలయ్య. ప్రధాన కార్యదర్శిగా పాల్వాయి హేమంత్. సూరాగారి పవన్ కుమార్. ప్రచార కార్యదర్శిగా గిరిధర్ సాయి. కార్యదర్శిగా పుంగత్తూరు మల్లీ ఆచారి అశోక్. జెట్టి,తోటపలని. లాలాపేట దొరబాబు ఇత్తడి మహేష్. ఉపకోశాధికారిగా భరత్. మీడియా ఇన్చార్జిగా తన్నీరు శేషవర్ధన్. పిఆర్ఓ రాకేష్. కార్యవర్గ సభ్యులుగా. కటికం మహేష్. మొద్దు రాజేష్. రాజేష్, ప్రసాద్,. కె శివశంకర్. వేలూరు విగ్నేష్, బద్రీనాథ్. జి బాలు ఎన్నుకోవడం జరిగింది.

## గత వైసిపీ ప్రభుత్వంలో జనసేన నాయకులపై అక్రమ కేసుల్లో ఇరికించి జైలుకు పంపారు

### - అమరావతిలో హెూంమంత్రి వంగలపూడి అనితను కలిసి విన్నవించిన వరదయ్యపాలెం జనసేన నాయకులు

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** రాజధాని అమరావతిలో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఛాంబర్ లో పలువురు కూటమి మంత్రులు ఎమ్మెల్యేలను వరదయ్యపాలెం జనసేన నాయకులు దొడ్డి శేఖర్ తడ శ్రీనివాసులు చిట్టిబోయిన జానకిరామ్, శ్రీధర్ కలిసి సందడి చేశారు. గత ప్రభుత్వంలో ప్రజాసమస్యలపై పోరాడినందుకు అక్రమ కేసుల్లో ఇరికించి జైలుకు పంపారనీ హెూమ్ మంత్రి వంగలపూడి అనితకు పిర్యాదు చేశారు. అదే విధంగా జర్నలిస్టులకు ఇంటిస్తలాలు మంజూరు చేయాలని వైద్యశాఖ మంత్రి సత్యనారాయణ, ఎంఎల్సీ జనసేన మీడియా విభాగం కన్వీనర్ హరిప్రసాద్‌లకు వినతిపత్రం సమర్పించారు. స్థానిక జనసేన నాయకుల వినతిపై మంత్రులు సానుకూలంగా స్పందించారు. లిఅదేవిధంగా అసెంబ్లీలో స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను ఆత్మీయంగా కలిసి అభినందనలు తెలిపారు.

## వృద్ధులు, వికలాంగులకు చలికోట్లు పంపిణీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం సమాచారం సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధులకు వికలాంగులకు చలి దుస్తులను గురువారం పంపిణీ చేశారు. పట్టణంలో రోడ్ పక్కన ఉన్న వృద్ధులకు వికలాంగులకు, నిరు పేదల పట్ల ఇప్పటికే కుప్పం సమాచారం సొసైటీ సభ్యులు పలుమార్లు మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ నేపథ్యంలో మరో మారు వృద్ధులకు, వికలాంగులకు చలి దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ... ప్రస్తుతం కుప్పం పట్టణంలో చలి తీవ్రత అధికంగా ఉందని ఈ సందర్భంగా వృద్ధులకు, వికలాంగులకు సుమారు ఇరవై మందికి పంపిణీ చేయగా ఈనెలాఖరు వరకు మరి కొంత మందికి పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు రాజువెల్, మతిన్, పటేల్ బాబు, గని, సురేష్ , రవి ,కలీం, లాలు, గురుస్వామి, ఫైరోస్, ఇస్మాయిల్, నూర్, వినోద్, షబ్బీర్, బాబు, అజీమ్, కరీం, అస్గర్, ఏజస్, కృష్ణ ఆచారి, సంతోష్, మన్సూర్, హేమంత్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడిన వారికి అవకాశం కల్పించండి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని తిరుపతి కోపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి కోరారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెనాయుడును ఆయన కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శ్రీవారి ప్రసాదాలు అందజేశారు. నియోజకవర్గ స్థాయిలో నాయకులు కార్యకర్తలు కూటమి విజయానికి ఎనలేని కృషి చేశారని, వారు చేసిన కృషిని సేవలను గుర్తించి నామినేటెడ్ పదవులలో అవకాశం ఇవ్వాలని మంత్రికి తెలియజేశారు.

# మాజీ సీఎంను కలిసిన వైసీపీ నేతలు

**మండల నేతలను జగన్‌కు పరిచయం చేసిన కామిరెడ్డి**
**అధినేత జగన్‌కు పుష్ప గుచ్చం అందించిన జడ్పీటీసీ సభ్యులు**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డిని మండలంలోని చిల్లకూరు గ్రామానికి చెందిన ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి సారథ్యంలో మండలంలోని వైసీపీ నేతలు తాడేపల్లిలోని అధినేత జగన్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని మండల జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా శాలువాతో సత్కారించి పుష్పగుచ్చం అందించారు. అనంతరం వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వారితో మాట్లాడుతూ వైసీపీ పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు కరుణం రఘు నాయుడు, కట్టా బాలసుబ్రమణ్యం, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వం తుడా నిధులను దుర్వినియోగం చేసింది

**అసెంబ్లీలో గళం విప్పిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతిరూరల్ మండల పరిధిలోని తుమ్మలగుంట చెరువు సుందరీకరణ పేరుతో సుమారు రూ.60కోట్లను మాజీ తుడా చైర్మెన్‌లు ఖర్చు చేశారని, తిరుపతి రూరల్ మండలానికి తుమ్మలగుంట మేజర్ పంచాయతీ కావడంతో వారి స్వలాబాల కోసం ప్రజలకు ఉపయోగపడని వాటికోసం ప్రత్య సొమ్మును దారాదత్తంగా ఖర్చు చేశారని ఎమ్మెల్యే నాని గత పాలకులపై నిప్పులు కురిపించారు. తిరుపతి రూరల్ మండలానికి నీరు రావాలంటే సుమారు 4 గ్రామాల చెరువుల నుండి నీరు రావాలి దళవాయిపల్లి చెరువు, పేరూరు చెరువు తుమ్మలగుంట చెరువు, అవిలాల చెరువు ద్వారా తిరుచానూరు మీదుగా నీరు వచ్చేదని అసెంబ్లీలో బుధవారం అసెంబ్లీలో ప్రస్తావించారు. తుమ్మలగుంట చెరువు సుందరీకరణ పేరుతో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తుడా నిధులను తన సొంత నిధులుగా తుమ్మలగుంట చెరువుకు మళ్లించడం జరిగిందన్నారు. సుమారు రూ.60కోట్లు వెచ్చించారని అసెంబ్లీలో తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు మేము ఎప్పుడు అడ్డు రాము



అని అసెంబ్లీలో తెలిపారు ఎమ్మెల్యే పులివర్తి నాని,తుమ్మలగుంట పరిసర ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఎక్కువగా ఉంది. తుమ్మలగుంట చెరువు ఆయకట్ట సుమారు 118 ఎకరాలు. ట్యాంక్ మరియు చెరువు సుమారు 143 ఎకరాలు అన్ని అసెంబ్లీలో తెలిపారు.గత పాలకులు తుమ్మలగుంట చెరువును మూసివేయడంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆయన తెలిపారు ,ఎన్జీటీ సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం చెరువులు అభివృద్ధి చేసుకోవచ్చు కానీ ఎక్కడ కూడా చెరువులను మూయకూడదని తెలిపారు. తుమ్మలగుంట చెరువు సుందరీకరణ పేరుతో, క్రికెట్ గ్రౌండ్, టెన్నిస్ కోర్ట్, హాకీ కోర్టు, ఫుట్ బాల్ కోర్ట్ ,వాలీబాల్ కోర్ట్, బ్యాట్మెంటన్ కోర్టు, ఇండోర్ స్టేడియం, యోగ సెంటర్, తుడా గెస్ట్ హౌస్ నిర్మించడం జరిగిందని అసెంబ్లీలో ప్రస్తావించారు. ముఖ్యంగా తుమ్మలగుంట చెరువులో సుమారు 2 కోట్ల రూపాయలతో జాతీయ జెండా స్తూపాన్ని స్థాపించారు.తుడా పరిధిలో 39 మండలాలకు తుడ నిధులు కేటాయించవచ్చు. కానీ చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో 6 మండలాలకు మాత్రమే తుడా నిధులు నామమాత్రపు ఖర్చు పెట్టారు. ఎక్కువ నిధులు తుమ్మలగుంట చెరువు సుందరీకరణ పేరుతో డబ్బులు ఖర్చు పెట్టారు. గత ప్రభుత్వంలో చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ జరిగిందంటే ఒక్క తుమ్మలగుంటలోనే మాత్రమే అని అసెంబ్లీలో ప్రస్తావించారు ఎమ్మెల్యే పులివర్తి నాని గత పాలకులు తుమ్మలగుంట చెరువుకు వెళ్లాల్సిన నీరు కాలువలకు కాంక్రీట్ వేసి మూసేసారని ఆయన ఆవేశాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ ఎన్జీటీ, సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం కొన్ని చేయకూడని పనులు చేసారని స్పీకర్‌కు తెలిపారు. బాధ్యులైన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి మంత్రి నారాయణ హామీ ఇచ్చారు.

# గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ గా ధనంజయ గౌడ్

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కూటమి ప్రభుత్వం గూడూరు డివిజన్ గౌడ కల్లు గీత కార్మిక సంఘ అధ్యక్షులు, టిడిపి నాయకులు పంది ధనుంజయ గౌడు



ను నియమించింది. రాష్ట్ర డైరెక్టర్‌గా ఎన్నికైన ధనంజయ గౌడును గూడూర్ డివిజన్లోని పలువురు గౌడ సంఘ ప్రముఖులు, నాయకులు, గౌడ సంగీయులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుండి ధనంజయ గౌడు పార్టీ కార్యక్రమాల్లో చురుకైనపాత్ర పోషిస్తూ గూడూర్ డివిజన్లో పార్టీ అభివృద్ధికి పాటు పడ్డారు. ధనంజయ గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీల పక్షపాతి అన్నారు. ఎమ్మెల్యే పాశిం కుమార్, పెంచలకోన ఆలయ ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ తానంకి నానాజీల సహకారంతో తనను గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రభుత్వ నియమించిందని ఆయన తెలిపారు ఇంకా ఆయన మాట్లాడుతూ తాను తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతున్నారని తెలుగుదేశం పార్టీలో పని చేస్తే నాయకులకు కార్యకర్తలకు ప్రాధాన్యత ఉందని తెలిపేందుకు తన డైరెక్టర్‌గా నియమించడమే ఉదాహరణ అన్నారు. రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా గౌడ సంఘీయులకు అండగా ఉంటానని ప్రభుత్వం నుండి రావాల్సిన పథకాలను అందరికి తీసుకొచ్చేలా కృషి చేస్తానన్నారు. తనను డైరెక్టర్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.

# కేంద్ర మంత్రికి ఎన్ఎస్ఎస్ బ్యూరో ఘనస్వాగతం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కేంద్ర యువజన క్రీడల శాఖ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సేకి ఎస్వీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ బ్యూరో ఘనస్వాగతం పలికింది. బుధవారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న కేంద్రమంత్రికి ఎన్ఎస్ఎస్ ఢిల్లీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ సెల్యూట్‌తో ఎస్వీయూ అధికారులు ఘనంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు ఆచార్య దామోదరం, డాక్టర్ పాకనాటి హరికృష్ణ దుశ్శాలువతో పుష్పగుచ్ఛం అందించి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మంత్రి రక్షా నిఖిల్‌కి సెల్యూట్ చేసి ఘనంగా స్వాగతం పలికారు. కేంద్రమంత్రి వాలంటీర్లను అధికారులను ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. మంత్రిత్వ వాలంటీర్లు ప్రత్యేకంగా ఫోటోలు దిగారు.



# తిరుమల తరహాలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

**పంచమితీర్థానికి విస్తృతంగా ఏర్పాట్లు**
**టీటీడీ ఈఓ జె.శ్యామలరావు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుచానూరు పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలను నవంబరు 28నుంచి డిసెంబర్ 6వ తేదీ వరకు వైభవంగా నిర్వహించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలని టీటీడీ ఈఓ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో గురువారం సాయంత్రం ఆయన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈఓ మాట్లాడుతూ తిరుచానూరు బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన పంచమి తీర్థం రోజు భక్తులకు చక్కటి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. హోల్డింగ్ పాయింట్లలో ఉండే వేచి ఉండే భక్తులకు సౌకర్యవంతంగా మంచినీరు, అల్పాహారంతో పాటు మరుగుదొడ్లను కూడా అందుబాటులో ఉంచేందుకు ముందస్తుగానే ప్రణాళిక చేసుకోవాలన్నారు. హోల్డింగ్ పాయింట్ల వద్ద అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. ఆరోగ్యశాఖ అధికారులు పారిశుద్ధ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకుని స్థానిక పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. వైద్య విభాగం అధికారులు ప్రథమ చికిత్స కేంద్రాలను, అంబులెన్సులను ఏర్పాటు చేసి అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. సెక్యూరిటీ విభాగం అధికారులు సీసీ కెమెరాలను, అవసరమైనంత సిబ్బందిని ఏర్పాటు చేసుకుని స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశాంచారు. భక్తులందరికీ అన్నప్రసాదం విరివిగా అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా నిర్వహించే స్టేజ్ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నాణ్యమైనవిగా ఉండాలని సూచించారు. ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వైట్ వాష్, కలర్ పెయింటింగ్, ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ముఖ్యమైన ప్రాంతాల్లో ఆర్చిలు ఏర్పాటు చేసి



హారితి పాయింట్స్ కోసం లైన్ లు, బారికేడ్లు, చైన్ లింక్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో తిరుచానూరులో ఫల, పుష్ప ప్రదర్శనను భక్తులు ఆకట్టుకునేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, ఎఫ్ఏసీఏఓ బాలాజీ, సిఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈఓ గోవింద రాజన్, ఇతర పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## వృద్ధులు సంక్షేమ కేంద్రానికి డా.కిషోర్స్ రత్నం పాఠశాల విద్యార్థులు చేయూత

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి డా.కిషోర్స్ రత్నం పాఠశాల విద్యార్థులు బాలలు దినోత్సవం సందర్భంగా గురువారం తొండమనాడు రాష్ట్రీయ సేవా సమితి రాస్ నిర్వహిస్తున్న వృద్ధులు సంక్షేమ క్రేంద్రానికి పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో



కలిసి బియ్యం. పప్పు ధాన్యములు చక్కెర. గోధుమపిండి. సబ్బులు. నూనె. మొదలైన నిత్యవసర వస్తువులను వితరణగా అందించారు. పాఠశాల యాజమాన్యం ప్రతి సంవత్సరం నిర్వహించే హ్యాండ్స్ టు హ్యాపీనెస్ కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు విద్యార్థులు తమ వంతు చేయూతను అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ డా.కిషోర్ వాసంతి కిషోర్. ప్రిన్సిపాల్. కిరణ్ కుమార్. మేనేజర్ దైవజ్ఞాచారి. ఉపాధ్యాయినీ. ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

## మేరీ వృద్ధాశ్రమానికి పండ్లను పంపిణీ చేసిన ఎన్‌సీసీ విద్యార్థులు



**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పాత తహసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న మేరీ వృద్ధాశ్రమంలో డిగ్రీ కాలేజీ ఎన్సిసి విద్యార్థులు గురువారం వృద్ధుల ఆశ్రమంలో అక్కడ ఉన్న వృద్ధులకు పండ్లు,బ్రెడ్స్,పంపిణీ చేయడం జరిగింది. అనంతరం డిగ్రీ కాలేజీ ఎన్సిసి విద్యార్థులకు మేరీ వృద్ధాశ్రమం నిర్వాహకులు సునీత బిన్నీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ ఉపాధ్యాయులు శివారెడ్డి,వాసప్ప, సుబ్రహ్మణ్యం,కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలలు హక్కుల వారోత్సవాలు

**- ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో బాలలు హక్కుల పరిరక్షణ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి.రమణ మాట్లాడుతూ నవంబర్ 14 న జాతీయ బాలలు దినోత్సవం మొదలుకొని నవంబర్ 20 న అంతర్జాతీయ బాలలు దినోత్సవం వరకు వారం రోజులు పాటు బాలలు హక్కుల పరిరక్షణ వారోత్సవాలు నిర్వహిస్తారు. ఈ వారం రోజులు పాటు ప్రపంచవ్యాప్తంగా బాలలు హక్కుల గురించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ



సందర్భంగా భారత రాజ్యాంగం బాలలుకు ఎలాంటి హక్కులు ఇచ్చింది. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలలు హక్కుల ఒడంబడిక ద్వారా ఎలాంటి హక్కులు ప్రాప్తించాయి అని వివరించడం జరిగింది. ఇటీవల కాలంలో పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడుల గురించి. బాల్యవివాహాల గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఓఎస్సీ అడ్మిన్ సుజాత మాట్లాడుతూ పిల్లలు కు గుడ్ టచ్. బ్యాడ్ టచ్ గురించి. సోషల్ మీడియా ఉపయోగాలు. దుర్వినియోగం గురించి వివరించారు. అనంతరం 8.9.10 వ తరగతి పిల్లలుకు వ్యాసరచన పోటీలు నిర్వహించి తరగతికి ముగ్గురు విజేతల చొప్పున జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ రేణిగుంట కో ఆర్డినేటర్ జయలక్ష్మి, ప్రిన్సిపాల్ వెంకటరమణ, ఓఎస్సీ సిబ్బంది సుజాత, ప్రగతి సంస్థ సిబ్బంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్‌ను సన్మానించిన సంయుక్త కార్యదర్శి రాఘవ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ సభ్యులుగా నియమితులైన గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్నను జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి రాఘవ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## టిడిపి పట్టణ అధ్యక్షులు ఇంట్లో శుభకార్యానికి హాజరైన- ఆకులు గజేంద్రప్రసాద్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గంలో డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ అన్నదానాలు, సేవా కార్యక్రమాలు, చేయడంలో మొదటగా గుర్తు వచ్చే పేరు డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ రాజకీయ పార్టీలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేయడంలో



ఆయన ఎప్పుడూ ముందుంటారు. టిడిపి పట్టణ అధ్యక్షులు కుట్టి ఇంట్లో పెళ్లి వేడుకలకు డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ ప్రత్యేక ఆహ్వానం మేరకు హాజరయ్యారు. ఎంతో ఆప్యాయంగా నవ దంపతులను ఆశీర్వదించి అతిథి మర్యాదలు స్వీకరించారు. డాక్టర్ గజేంద్రప్రసాద్ హాజరు కావడం పట్ల కుట్టి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వంతో ఐక్యత భావం పెంచుకోవడం జరుగుతున్న క్రమంలో అటు టిడిపి కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు, డాక్టర్ గజేంద్రప్రసాద్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# 104 వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

## -జిల్లా గణాంకాల అధికారి జార్జ్



**యాదమరి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం పేద ప్రజలకు వారి గ్రామాల్లోనే ఉచితంగా అవసరమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న 104 సంచార వైద్య వాహన సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గణాంకాల అధికారి (ఎస్.ఓ) జార్జ్ పిలుపునిచ్చారు. గురువారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కోనపల్లి సచివాలయం పరిధిలో పెరింబాడి గ్రామంలో జరుగుతున్న 104 వైద్య శిబిరాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల మూడవ గురువారం మీ గ్రామానికి ఈ వైద్య వాహనంతో పాటు వైద్యాధికారి వైద్య సిబ్బంది వస్తారని వారి వద్ద ఉచితంగా వైద్య పరీక్షలు మందులు పొందాలని ఆయన సూచించారు. అన్ని రకాల జబ్బులకు రక్త పరీక్షలు చేసి అవసరమైన మందులను ఉచితంగా అందిస్తారన్నారు. ప్రధానంగా జిల్లా టాస్క్ ఫోర్స్ టీం ఈరోజు కోనాపల్లి సచివాలయంలో తనిఖీల నిమిత్తం వచ్చామని ఇందులో భాగంగానే ఈ 104 వైద్య సేవలను కూడా పరిశీలిస్తున్నట్లు ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అవసరమైన వైద్య సేవలకు సంబంధించిన నిధులు విడుదల చేసేందుకై ఈ టాస్కోర్స్ టీం ద్వారా ప్రతి సచివాలయాన్ని తనిఖీ చేయడం జరుగుతుందని ఆ సచివాలయ పరిధిలో గర్భవతులను పాఠశాల విద్యార్థులను అలాగే అధిక రక్తపోటు చక్కర వ్యాధి ఇతర దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారి కి సంబంధించిన నివేదికలు పరిశీలించి కేంద్రానికి పంపడం జరుగుతుందన్నారు. దానివల్ల కేంద్ర ప్రభుత్వం నుండి వైద్యానికి అవసరమయ్యే నిధులు మందులు మనకు ఉచితంగా సరఫరా చేస్తారని ఆయన వివరించారు. ఉచిత వైద్యం లో భాగంగానే ఈ 104 సంచార వైద్య సేవలు కూడా అని ఆయన చెప్పారు. ప్రతి నెల విధిగా ఈ వాహనంతో పాటు వైద్యాధికారి వైద్య సిబ్బంది వస్తారని మీకు ఎలాంటి సమస్యలు ఉన్న మీ గ్రామంలోనే ఇక్కడికి వచ్చి వైద్యం పొందవచ్చని ఎస్ ఓ జార్జ్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా డిపిఎమ్ఓ రామ్మోహన్, యాదమరి వైద్యాధికారి డాక్టర్ సురేఖ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, సూపర్వైజర్లు లక్ష్మీపతి, సెల్వరాణి, వైద్య సిబ్బంది గర్భవతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 25న ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాబామేళా

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** 25 న సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళాకు 4 కంపెనీల హెచ్ఓడిలు పాల్గొంటారని, ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ విద్యార్హత కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరుకావచ్చుని, అభ్యర్థులు తమ పూర్తి విద్యార్హత కలిగినా బయోడేటాతో పాటు కంపెనీ వారు ఇచ్చిన గూగుల్ ఫామ్స్ నందు తమ పూర్తి వివరాలను పొందుపరచాలని కోరారు. 25 వ తేదీ సోమవారం 10 గంటలకు కళాశాల నందు జాబ్ మేళా జరుగుతుందని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 8142509017, 9963561755, జేకేసీ మెంటార్ 9912666402, కోఆర్డినేటర్ 9440204787 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# సిపిఐ మహా ధర్నా జయప్రదం చేయండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నవంబర్ 26వ తేదీ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు తెలిపారు. సిపిఐ అనుబంధ ప్రజా సంఘాలు సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామానాయుడు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి. ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి చెన్నం పెంచలయ్య ను మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలపైకార్మిక సంఘాలు ఐక్యవేదిక. రైతు సంఘాలు సమైక్య రాష్ట్ర ప్రజా సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మహా ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొని



విజయవంతం చేయాలని దేశవ్యాప్తంగా 500 జిల్లా కలెక్టర్ కార్యాలయాలు వద్ద జరుగుతున్న రాష్ట్రంలో 26 జిల్లా కలెక్టర్ కార్యాలయాలు వద్ద ఈ ధర్నాతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిమ్మతిరిగేలా సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తిరుపతి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి చెరువులకు అనుసంధానం చేసి వ్యవసాయ పంటలకు ప్రభుత్వం చేదోడుగా ఉండాలి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రైతాంగానికి పంట సాగుకు అవసరమైన 20వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని వెంటనే అందుకోవాలని. పంటలకు పంటల బీమా సౌకర్యం కల్పించాలని. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి తీసుక వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తులసిరాజన్. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వైఎస్ మనీ. కత్తి ధర్మయ్య. డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శికాలయ్య. ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శివకుమార్. మల్లికార్జున్ సుబ్రహ్మణ్యం మరియు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని ఖండించిన ముస్లింలు

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం నందు రోడ్డు పై ముస్లింలు భారీ నిరసన చెప్పట్టారు ఈ నిరసన ఉద్దేశించి మాట్లాడుతూ మనం అందరం ఒక్కటిగా ఏకమైనాం ఏమిటి కారణం? మన ప్రభుత్వాన్ని ఏం అడుగుతున్నాం మాకు కనీస సౌకర్యం లేవని అడుగుతున్నామా! మాకు ఇల్లు లేదు కట్టి ఇవ్వమని అడుగుతున్నామా! మాకు విద్య లేదు దానికి రుణాలు ఇవ్వండి అని అడుగుతున్నామా! మాకు వ్యాపారం లేదు లోన్లు పెట్టుకుని రుణాలు అడుగుతున్నామా! అటువంటి ఏమేమి అడగలేదు ఇప్పుడు మనం ఎందుకు అందరూ ఒకటైనము భారత రాజ్యాంగ చట్టం మనకు ఇచ్చిన హక్కులని మా దగ్గర నుండి లాక్కోవద్దు మా ఆస్తులను మీరు తీసుకోవద్దు మా హక్కులను మాకు ఇవ్వండి మా ఆస్తులు మాకు ఇవ్వండి అని అడుగుతున్నాము అంతే, ప్రభుత్వ మాకు ఏమి ఇవ్వనవసరం లేదు మా ఆస్తులను మాకు ఇవ్వండి అని అడుగుతున్నాం అంతే గత పది సంవత్సరాలుగా మీరు చేస్తున్న పాలన ఏమిటి అంటే 2014లో అధికారంలోకి వచ్చింది బిజెపి వారి అజెండా ఏమిటి? దేశ అభివృద్ధి కోసం అజెండా ఉందా ఇప్పుడు దేశ పరిస్థితి ఏమిటి ఆకలితో అల్మట్టిస్తున్న దేశం ఉద్యోగం లేక ఎంతో మంది అల్లాడుతున్న దేశం ఇప్పుడు దేశ పరిస్థితి ఒక సరాసరి మనిషి మధ్యతరగతి మనిషి జీవించే లేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితుల్లో ఉంది ఈ దేశానికి



వ్యవసాయం వెన్నుముక లాంటిది కానీ ఇప్పుడు వ్యవసాయం లేదు ఎగుమతులు పోయి అంత దిగుమతులే ఇంకా కొన్ని సంవత్సరాలు పోతే మన దేశం శ్రీలంక పరిస్థితి ఏర్పడుతుంది, మన దేశం బాంగ్లాదేశ్ కన్నా వెనక్కు ఉందని తెలిపారు దేశ అభివృద్ధికి దేశ పాలకులు ఏం చేయాలి అంటే హాస్పిటల్లో పేదలకు వైద్యం ఎలా చేయాలి పేదవారి ఆకలిని ఎలా తీర్చాలి. ఇలాం టివి ఆలోచించకుండా కనీసం రోడ్లు కూడా లేవు యాక్సిడెంట్లు అవుతున్నాయి సరైన వసతులు లేవు, ఇటువంటి వైపు దృష్టి పెట్టకుండా బిజెపి వారు ఎప్పుడైతే అధికారంలోకి వచ్చారో వీళ్ళ ముస్లిం వాళ్ళ పర్సనల్ చట్టాలు పైచేయి పెడుతున్నారు. మా చట్టాల పై సవరణ రద్దు చేయాలని వారి డిమాండ్ చేశారు. పోరాడుదాం పోరాడుదాం వక్స్ బోర్డు ఆస్తులపై పోరాడుదాం అని నినాదాలు చేశారు.

# దుగరాజపట్నం పోర్టు, మన్నవరం ఫ్యాక్టరీలను ప్రారంభించాలి

**-కాంగ్రెస్ మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతామోహన్ డిమాండ్**



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** గత కాంగ్రెస్ పాలనలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు తీసుకొచ్చిన దుగరాజు పట్నం పోర్టు,అలాగే మన్న వరం "బెల్" ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించాలని కాంగ్రెస్ సీనియర్ నేత,కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం స్థానిక ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చిత్తూరు జిల్లాలోని వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి పదేళ్ల క్రితం అప్పటి యూపీఏ ప్రభుత్వంలో ప్రధానిగా ఉన్నటువంటి మన్మోహన్ సింగ్, రాహుల్ గాంధీ నేతృత్వంలో దుగరాజపట్నం పోర్టు మల్లవరం ఫ్యాక్టరీలను ఉమ్మడి చిత్తూరు జిల్లాకు తీసుకురావడం జరిగిందన్నారు. అయితే ఆ రెండిటిని పూర్తి చేయకుండా ఆపివేసిన ఘనత చంద్రబాబు దేనని దుయపడ్డారు. నిరుపేద, చిన్న రైతు కుటుంబంలో పుట్టిన సీఎం చంద్రబాబు ఈ ప్రాంత నిరుపేద నిరుద్యోగులు ఎదుర్కొంటున్న దౌర్భాగ్య పరిస్థితులను గమనించి లక్ష మంది రైతులు కోటీశ్వరులు అయ్యేందుకు,లక్ష మంది ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాలకు చెందిన వారు లక్షాధికారులయ్యేందుకు దుగరాజపట్నం పోర్టును తిరిగి ప్రారంభించాలన్నారు.అలాగే వేలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మన్నవరం బెల్ ఫ్యాక్టరీ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.70 ఏళ్ల క్రితం గుంటూరు జిల్లాకు చెందిన స్వర్గీయ ఎన్జీరంగా రాష్ట్ర రాజధానిగా తిరుపతి ఉంటే బాగుంటుందని చెప్పారు.అయితే ఇదే జిల్లాకు చెందిన ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రం..ఇక్కడ కాదని అమరావతిని రాజధానిగా చేయడం విడ్డూరంగా ఉందన్నారు.గతంలో 14 ఏళ్లు సీఎం గా ఉన్న వ్యక్తి కనీసం ఆయన సొంత ఊరును కూడా అభివృద్ధి చేసుకోలేదని ఎద్దేవా చేశారు. రాజధాని నిర్మాణానికి 50వేల ఎకరాలు అవసరమని రైతుల వద్ద ప్రభుత్వం తీసుకోవడం దారుణం అన్నారు.దేశ రాజధాని ఢిల్లీ పూర్తిస్థాయిలో రాజధానిగా ఏర్పడటానికి వందేళ్ళకు పైగా పట్టింది. అదేవిధంగా న్యూయార్క్ సిటీ ఏర్పడటానికి 300 ఏళ్లకు పైగా పట్టింది.అమరావతిని ఐదేళ్లలోపు పూర్తి చేస్తానని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఇప్పుడే రాష్ట్రం 10 లక్షల కోట్లకు పైగా అప్పుల్లో ఉంది.మరోవైపు హడ్కో వద్ద 11 వేల కోట్లు తొమ్మిది శాతం వడ్డీతో అప్పు తెస్తానని చెబుతున్నారు.ఈ విధంగా అప్పులు చేసి రాజధాని నిర్మించడం సాధ్యమేనా అని అనుమానం వ్యక్తం చేశారు.రాష్ట్రానికి పెద్ద మొత్తంలో పెట్టుబడులు వరదలా వస్తున్నాయని చంద్రబాబు బీరాలు పలుకుతున్నారు.వరదలా ఎక్కడ వస్తున్నాయి చంద్రబాబు అంటూ నిలదీశారు.టీటీడీలో పనిచేసే ఉద్యోగులకు ఎక్కడో పుత్తూరు వద్ద అడవిలో ఇల్లు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు.శ్రీవారికి సేవ చేసే వారికి అలిపిరి నుండి పేరూరు వరకు టిటిడి భూములు 400 ఎకరాలు ఉన్నాయి. అక్కడ వారికి ఇల్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రోజుకు టీటీడీ ఆదాయం మూడు కోట్ల నుండి నాలుగు కోట్ల వరకు వస్తోంది. అలాంటప్పుడు స్విమ్స్ ఆసుపత్రిలో ప్రజలకు ఏ జబ్బుకైనా ఉచితంగా వైద్య సేవలు ఎందుకు అందించకూడదని టిటిడి యాజమాన్యంపై మండిపడ్డారు.దేశ ప్రధాని మోడీకి,కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు తానే భయపడనప్పుడు..రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఒంగి ఒంగి నమస్కారాలు పెట్టడం ఏ మాత్రం సరికాదు అన్నారు.ఆఖరుగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య విలయతాండవం చేస్తోందని,తక్షణం ఆ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వానికి సూచించారు. సమావేశంలో కాంగ్రెస్ నేతలు యార్లపల్లి గోపి గౌడ్, వేణు, వెంకటేశ్వర్లు,మించల తేజోవతి, ముని శోభ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్‌కు సన్మానం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాలెం పల్లి గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు నియోజకవర్గంలో అందరికీ ఆప్త మిత్రుడు ప్రజల మనిషి కృష్ణా నాయక్ ను రాష్ట్ర ఉమ్మడి ప్రభుత్వం రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ కో-ఆపరేటివ్ డైరెక్టర్గా ఎంపిక చేయడంతో పట్టణ, మండలంలోని టిడిపి నాయకు లు ఆయన నివాసంలో గురువారం రోజున ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా సన్మాన గ్రహీత కృష్ణా నాయక్ మాట్లాడుతూ పార్టీలో నేను పడిన కష్టాన్ని గుర్తించి నాకు ఈ పదవి కట్టబెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు మరి ముఖ్యంగా ఈ పదవి రావడానికి సహకరించిన మా నియోజకవర్గ ఇంచార్జ్ వర్యులు చల్లా రామచంద్రారెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ ఆయనకు జీవితకాలం రుణపడి ఉంటానని తెలియజేశారు నాకు ఇచ్చినా పదవికి వన్నె తెస్తూప్రభుత్వానికి పార్టీకి మంచి పేరు తీసుకురావడం జరుగుతుందన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజనుల సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానన్నారు అందర్నీ సమన్వయం చేసుకొని పార్టీని బలోపేతం చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తేవడం జరుగుతుందన్నారు కార్పొరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి నాయకులు సివి రెడ్డి పోలీస్ గిరి శ్రీకాంత్ సమీపతి యాదవ్ సయ్యద్ సుహేల్ భాష గంగాధర్ రామకృష్ణ నాయక్ శ్రీనివాసులు నాయక్ చైతన్య రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## విక్రమ సింహపురి ఇంటర్ కాలేజ్ గేట్ గేమ్స్ టోర్నమెంట్

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని ఎస్కేఆర్ ప్రభుత్వ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న విక్రమ సింహపురి ఇంటర్ కాలేజ్ గేట్ గేమ్స్ టోర్న మెంట్ గురువారం ప్రారం భించారు. ప్రారంభో త్సవా నికి ముఖ్యఅతిథిగా హాజరైన విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ భాస్కరరావు విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలో సుమారు వంద కళాశాలలు ఉండగా అతి తక్కువ సంఖ్యలో ఇంటర్ కాలేజ్ గేట్ గేమ్స్ టోర్నమెంట్ లో క్రీడాకారులు పాల్గొనడం బాధాకరంగా ఉందని కావున విద్యార్థుల్లో ఉన్న క్రీడ ఆసక్తిని పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు .ఆయన టోర్నమెంట్ను ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్ సునీత , కళాశాల ప్రిన్సిపాల్ శివ ప్రసాద్ అధ్యాపకులు నారాయణ రాజు వెంకట్రాయలు , వెంకటేశ్వర్లు శ్రీధర్మ శర్మ , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** బాలాజీ కాలనీలో వెలిసిన సాయిబాబా ఆల యంలో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకం, హోమం, సాయి వ్ర తం, కుంకుమార్చనలు,అన్నదానం చేశారు. ఆలయం దర్శించిన భక్తులకు ప్రసా దాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాంశెట్టి రాజశేఖర్, ఉప కోశాది కారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## చిత్తూరు హలో మాల చలో పలమనేరు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ఎస్సీ వర్గీకరణకి వ్యతిరేకంగా పల మనేరులో ధర్మ యుద్ధాన్ని ప్రకటిస్తున్నారు. అందులో భా గంగా చిత్తూరు జిల్లా మాలమహానాడు పలమనేరు పట్టణం నందు జెండామటం కమ్యూనిటీ హాల్ లో నవంబర్ 23 తేదీ అనగా శనివారం ఉదయం 10 గంటలకు మాలమహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నుండి జెండామటం కమ్యూనిటీ హాల్ వరకు ఊరేగింపు నిర్వహించి అనంతరం కమ్యూనిటీ హాల్ నందు మీటింగ్ జరుగును. కావున చౌడేప ల్లి మండలం నుండి అధిక సంఖ్యలో మాలమహానాడు నాయ కులు, మాలసోదరులు, ఉద్యోగస్తులు విద్యార్థి నాయకులు అందరు వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుకుంటున్నామని జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్ పిలుపునిచ్చాడు. కార్యక్రమంలో మాలమహానాడు మండలాధ్యక్షులు కొత్తపల్లి మణి, ఉపాధ్యాక్షులు శ్రీరాములు, రెడ్డిప్రసాద్, యూత్ వైస్ ప్రెసిడెంట్ మణి, జనరల్ సెక్రటరీ నక్క సురేష్, సహాయ కార్యదర్శి అంజి, చెంగాలరాయులు, మాలమహానాడు నాయకులు పాలొగొన్నారు.



## శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలో ఘనంగా సైన్స్ అండ్ మ్యాథ్స్ ఫెయిర్ నిర్వహణ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయలో అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్, కుప్పం తరపున సైన్స్ అండ్ మ్యాథ్స్ ఫెయిర్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా డాక్టర్ ఉదయ్ కుమార్ గణిత శాస్త్ర హెడ్, ఆర్. అనిత ఇగ్నేటర్, కుప్పం తెలుగుదేశం పార్టీ మహిళ అధ్యక్షురాలు అనసూయ ద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ మరియు వైస్ ప్రిన్సిపల్ పార్థవులు పాల్గొన్నారు.అతిథులు మాట్లాడుతూ గణితం మరియు సామాన్య శాస్త్రాల ఆవశ్యకత ప్రస్తుత సమాజంలో ఎంత అవసరం ఉందో విద్యార్థులకు ఎంతో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనేకమంది విద్యార్థులు తయారు చేసిన మోడల్స్ నులి చక్కగా సైన్స్ అండ్ మ్యాథ్స్ ఫెయిర్‌లో ఉంచి మోడల్స్ ని పరామర్శించడానికి వచ్చిన విద్యార్థులు మరియు తల్లితండ్రులకు వాటి గురించి చక్కగా వివరించారు. ఇందులో భాగంగా అతిథులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యాలయ సైన్స్ టీచర్స్ నారాయణరెడ్డి. సంపత్, సుమలి ,విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొని,కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## గాదంకి సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలము గాజంకి గ్రామ సచివాల యమును యం.పి.డి.ఓ చంద్రమౌళి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం సచివాలయము నందు సిబ్బంది హాజరును, రికార్డులను పరిశీలించారు. పంచాయతీలో త్రాగునీటి సరఫరా మరియు ట్యాంకుల నిర్వహణ గురించి పంచాయతి కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను, అడిగి తెలుసుకుని తగు సూచనలు జారీ చేశారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు.

## నేడు పంచారామాలకు ప్రత్యేక ప్యాకేజీ టూర్

**- ఆర్టీసీ తిరుపతి డిఎం బాలాజీ వెల్లడి**

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్:**కార్తీక మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని 5 శైవ క్షేత్రాలైన పంచారామాలను దర్శించుకోవడానికి నేడు (శుక్రవారం 22వ తేది) ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక టూర్ ప్యాకేజీని ఏర్పాటు చేసిందని తిరుపతి డిపో మేనేజర్ టి.బాలాజీ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.సర్వీస్ నెంబర్ 96528 సూపర్ లగ్జరీ బస్సు మధ్యాహ్నం 1గంటకు ఆర్టీసీ సెంట్రల్ బస్ స్టేషన్ నందు బయలు దేరుతుందని అన్నారు. ఈ బస్సు వయా నెల్లూ రు, గుంటూరు, విజయవాడ మీదుగా కోనసీ మ జిల్లాలోని ద్రాక్షారామం, కాకినాడ జిల్లా లోని కుమారారామం, పశ్చిమగోదావరి జిల్లాలోని క్షీరారామం, భీమారామం,పల్నాడు జిల్లాలోని అమరారామం ఆలయాల దర్శనం చేయించుకుని తిరిగి 24వ తేదీ ఉదయం తిరుపతి సెంట్రల్ బస్‌స్టేషన్‌కు చేరుకుంటుందని, ఒక్కొక్కరికి చార్జీ 2500 రూపాయలుగా నిర్ణయించామని ఆయన వివరించారు. భక్తులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ముందస్తు రిజర్వేషన్ కోసం (కంట్రోలర్) 9440983564/8919322158 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్‌కు.. 48వ డివిజన్ నాయకుల ఘన సన్మానం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్ న్యూస్:** రాష్ట్ర మాల కార్పొేంషన్ డైరెక్టర్‌గా నియమితులై, తాజాగా బాధ్యతలు తీసుకున్న స్థానిక జీవకోనకు చెందిన టిడిపి రాష్ట్ర మహిళా కార్యద ర్శిగా ఇప్పటివరకు పని చేసిన పూరిమెట్ల కుమారిని నగర 48వ డివిజన్ టిడిపి బీసీ నేత కోనంగి శ్రీరాములు గురు వారం ఆమె స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆమెను శాలువా, పుష్పగుచ్చంతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ..పార్టీకి ఆమె చేసిన సేవలు ఎనలేనివని ఈ సందర్భంగా గుర్తు చేశారు.పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో అలుపెరగని పోరాటం చేసిన వీర మహిళా నాయకురాలు కుమారమ్మ అని కొని యాడారు. పార్టీలో ఎవరైతే కష్టపడతారో వారికి సరైన సమయంలో సరైన గుర్తింపు ఇస్తారని చెప్పడానికి కుమారమ్మ గొప్ప నిదర్శనమని ఆనందం వ్యక్తం చేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో డి.కుమార్, తులసి, లత, లలిత, శ్యామల, మురళి, వినోద్, తదితరులు ఉన్నారు.



## రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివంకు ఘన సన్మానం

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ,అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా రుద్రకోటి సదాశివంను ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, విద్య,ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్ నియమించడంపై తిరుపతి,చంద్రగిరి లోని క్షౌరశాలల్లో పనిచేసే నాయి బ్రాహ్మణులు తమ హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు గురువారం చంద్రశేఖర్ రెడ్డి కాలనీలోని కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివ గృహం వద్దకు నాయి బ్రాహ్మణులు తరలివచ్చారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి కి చెందిన నాయీబ్రాహ్మణులు సుధా మల్ల నాగరాజు,చింతలపాటి మునిరాజా, ఆవులపాటి ప్రభాకర్(జానీ) ఆవుల పాటి గోపాల్, సి చంద్రశేఖర్,ఏ. నాగభూషణంలతో పాటు,తిరుపతికి చెందిన నాయి బ్రాహ్మణులు టీ.బాల గురవయ్య, ఇనుకొండ రామకృష్ణ,సి. మునిశేఖర్,ఆవుల పాటి మనీ, వినుకొండ శిఖామణి,ఏ.గోపాల్,ఏ లోకేష్,ఎస్.రవి,ఎం మునీంద్ర, సి తులసి ముని తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ఆర్‌సీఎఫ్ ఏపీ మీడియా ఆఫీసర్‌గా శివకుమార్

**పలమనేరు మేజర్ న్యూస్:** నేషనల్ హ్యూమన్ రైట్స్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ మీడియా ఆఫీసర్ గా పలమనేరు పట్టణానికి చెందిన కంగుంది శివకుమార్‌ను ఎంపిక చేస్తున్నట్లు నేషనల్ ప్రెసిడెంట్ మాదేశ్ తెలిపారు ఈరోజు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఆఫీసును నాలుగు రోడ్ల దగ్గరలో ఉన్న కానాల ఇండ్లు దగ్గర ఘనంగా ప్రారంభించారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు. నేషనల్ అధ్యక్షులు మాదేశ్ మాట్లాడుతూ మీడియా పరంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకెళుతున్నటువంటి శివకుమార్‌ను తమ సంస్థలో తీసుకోవడం చాలా ఆనందదాయకమన్నారు అనంతరం శివకుమార్ మాట్లాడుతూ ఎంతో విలువైన మానవ హక్కులు కాపాడే సంస్థలో తనను తీసుకోవడం, తన పని చేయడం చాలా గౌరవంగా భావిస్తున్నట్లు తనపై నమ్మకంతో ఆంధ్రప్రదేశ్ మీడియా ఆఫీసర్‌గా బాధ్యత ఇవ్వడం ఆనందదాయకమన్నారు.



## ఏపీ క్రీడారంగ అభివృద్ధికి సహకరించాలి

**కేంద్ర క్రీడా శాఖ మంత్రికి శాప్ చైర్మన్ వినతి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీ క్రీడారంగ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సేని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు కోరారు. శ్రీవారి దర్శనార్థం కేంద్ర మంత్రి రక్షానిఖిల్ ఖడ్సే గురువారం తాజ్ హోటళ్లకు చేరుకున్నారు. కేంద్ర మంత్రికి శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఏపీ క్రీడారంగ అభివృద్ధిపై చర్చించి క్రీడా రంగం అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. క్రీడాకారులకు స్పోర్ట్స్ రైల్వే కన్సెషన్ ఇవ్వాలని కోరిన శాప్ చైర్మన్ కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి ఏపీ క్రీడాభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



## ఖేలో ఇండియా నిధుల కేటాయించండి

**కేంద్రమంత్రికి శాప్ చైర్మన్, విసి, రిజిస్ట్రార్ వినతి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** క్రీడా వసతులు, మైదానాలు, ఆట స్థలాలు అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఖేలో ఇండియా నిధులు ఎస్వీ యూనివర్సిటీకి కేటాయించాలని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, విసి అప్పారావు, రిజిస్టర్ భూపతినాయుడు కోరారు. తిరుపతి పర్యటన విచ్చేసిన కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల శాఖ సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే ను గురువారం ఓ ప్రైవేటు హోటల్లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి అందజేసి విజ్ఞప్తి చేశారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాల యంలో అనేక ఆట స్థలాల, మైదానాల, వసతుల అభివృద్ధి కొరకు ఖేలో ఇండియా పథకం ద్వారా నిధులు మంజూరు చేయాలని శాప్‌చైర్మన్ రవినాయుడు ప్రతిపాదనలను పంపివు న్నారు. తక్షణమే వాటికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి ప్రతిపాదన పత్రాలను అందజేశారు. వీటిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి వీలైనంత వరకు నిధులను మంజూరు చేసేందుకు సహకరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య శివశంకర్ రెడ్డి ఉన్నారు.



## వరసిద్ధినిని సేవలో సినీ నిర్మాత సాయి కొర్రపాటి

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి ని గురువారం ప్రముఖ సినీనిర్మాత సాయి కొర్రిపాటి దర్శనం చేసుకున్నారు. తరువాత వారు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారికి ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులచే అశ్వరచన చేసిన తరువాత ఆలయ సూపరింటెండెంట్ వాసు వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్ర పటాలు అందజేశారు.



## ఎమ్మెల్యే సింధురా రెడ్డికి రామ చంద్రయ్య ధన్యవాదాలు

**ఐరాల, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నందు పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే వడ్డెర్ల స్థితిగతులపై అసెంబ్లీలో చర్చించి వడ్డెరకాల కోరిక అయిన ఎస్టీ సాధన సమస్యపై ఒడ్డెరలు పడుతున్న బాధలను ఆమె నిండు మనసుతో వడ్డెర్లపై దయతో అసెంబ్లీలో చర్చించి సభ దృష్టికి తేవడం యావత్ ఆంధ్రప్రదేశ్ వడ్డెరలందరూ పార్టీలు కతీతంగా సింధూరరెడ్డికి ఎమ్మెల్యే వడ్డేల తరఫున బండారు రామచంద్రయ్య ధన్యవాదాలు తెలుపుతున్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో ఒక్కసారైనా వడ్డెరలను ఎస్టీలో చేర్చాలని సభదృష్టికి తేకపోవడం బాధాకరమని నారా చంద్రబాబునాయుడు గతంలో సత్యపాల్ కమిటీ వేసి వడ్డెరులను ఎస్టీ చేర్చుటకు చేర్చుటకు ప్రతిపాదనలు పెట్టిన తరువాత వచ్చిన వైయస్సార్ పార్టీ వారు సత్యపాల్ కమిటీని తుంగలోకి తొక్కేశారు. ఇకనైనా ప్రస్తుత గౌరవనీయులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నారా చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి, చూపి, ఎస్టీలు చేర్చుటకు అసెంబ్లీలో బిల్ పాస్ చేసి కేంద్రానికి పంపాలని, అలాగే పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ సింధూర రెడ్డి వారికి రుణపడి ఉంటామన్నారు.



## శ్రీవారి దర్శనం హామీని నెరవేర్చిన ఘనత కుటమిదే

**కుటమి ప్రభుత్వంతోనే తిరుమల పవిత్రత సాధ్యం**
**తిరుమలను వైసిపి వ్యాపార కేంద్రంగా మార్చింది**
**స్థానికులకు శ్రీవారి దర్శనానికి ఎమ్మెల్యే ఆరణి కృషి హర్షనీయం**
**డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రతి నెల మొదటి మంగళవారం స్థానికులకు ఆధార్ కార్డు ఆధారంగా శ్రీవారి దర్శనం కల్పిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, టిటిడి పాలకమండలి చైర్మన్ బి.రాజగోపాల్ నాయుడుకు దక్కుతుందని పీఏసీ సభ్యులు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ గురువారం అలిపిరి పదాల వద్ద జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, నగర అధ్యక్షులు రాజారెడ్డి, జనసేన నేతలుతో కలసి నూట పదహారు కొబ్బరి కాయలు కొట్టి శ్రీవారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తిరుపతి సభలో శ్రీవారి దర్శన భాగ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. హామీ మేరకు పాలక మండలి సమావేశంలో స్థానికులకు దర్శనం కల్పించే విధంగా చర్యలు తీసుకున్న చైర్మన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని, అనేక పర్యాయాలు వినతి ఇచ్చి మొదటి సమావేశం లోనే స్థానికులకు దర్శనం కల్పించే అవకాశానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కృషి హర్షణీయమని కొనియాడారు. వారు చేసిన కృషిని ప్రజలకు తెలియజేస్తూ కొబ్బరికాయలు కొట్టి శ్రీవారిని వేడుకున్నట్లు తెలియజేశారు. స్థానికులకు శ్రీవారి దర్శనం పునరుద్ధరణ చేపట్టడం ప్రజలు సంతోషిస్తున్నారని తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వం



ఐదేళ్ల పాలనలో తిరుమలను వ్యాపారం కేంద్రంగా మార్చి దోచుకున్నారని ఆరోపించారు. వైసిపి రద్దు చేసిన దర్శనాన్ని ఎన్నికల్లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్థానికులకు దర్శనం కల్పించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ఘనత కూటమికే దక్కుతుందన్నారు. స్థానిక ప్రజలకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చొరవ తీసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు పలుసార్లు వినతిలి ఇచ్చి సాధిం చారన్నారు. కోటమీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం టిటిడి కాంట్రాక్టు కార్మికులకు మంచి జరిగిందన్నారు. నగర అధ్యక్షుడు రాజారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తిరుమలను ఐదేళ్ల వ్యాపార కేంద్రంగా మార్చి వారి స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు స్థానికులకు దర్శనం కల్పనకు ఎమ్మెల్యే ఆరణి కృషి చేశారన్నారు. స్థానికులకు దర్శనం కల్పించిన సిఎం, డిప్యూటీ సీఎం, టిటిడి చైర్మన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో తిరుమల పవిత్రత పునరుద్ధరణ జరుగు తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వర్లు, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, బాబ్జీ, అన్నా యువరాజ్ రెడ్డి, రాజేష్ ఆచ్చారి, మునస్వామి, సుధా, వినోద్ రాయల్, పూసా మాధవరావు, ఆకేపాటి సుభాషిణి, దుర్గా, లతా, హేమ కుమార్, దినేష్ జైన్, దిలీప్, ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీతోనే అభివృద్ధి సాధ్యం

**తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీతోనే సూళ్లూరుపేట నియోజకవర్గం, ఓజిలి మండల అభివృద్ధి సాధ్యమని తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గం ఓజిలి మండల అభి వృద్ధే ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం లక్ష్మన్నారు. పల్లె ప్రగతే రాష్ట్ర ప్రగతి అని, నమ్మే సీఎం చంద్రబాబు నాయుడు అని పల్లెలు,మౌళిక వసతుల కల్పన జరిగినప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుంద న్నారు. దీనిలో భాగంగా సిఎం నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం సహకారంతో సులూరు పేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కష్టపడి సహకారంతో కోట్లాది నిధులు తీసుకువచ్చి ప్రతి గ్రామానికి తారురోడ్డు, సిసి రోడ్లను ఏర్పాటు చేస్తున్న ఘనత ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ దేనని కొనియాడారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానం ప్రకారం గ్రామ పంచాయి తీలుగా చేసి వాటి అభివృద్ధికి నిధులు కేటా యిస్తున్నారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోనే సూళ్లూరు పేట నియోజకవర్గం అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలుస్తుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం క్యాంప్ కార్యాలయానికి వెళ్లి సీఎం నారా చంద్రబాబు నాయుడు తో నియోజకవర్గ సమస్యలు తెలియజేస్తూ వాటికి పరిష్కారం చూపే దిశగా అభివృద్ధికి అడుగులు వేసే దిశగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అడుగులు వేస్తుందని కొనియాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో ఉన్నప్పటికి సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లలా భావించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. అసెంబ్లీలో తండ్రి మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అడుగుజాడల్లో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అసెంబ్లీలో నియోజకవర్గఅభివృద్ధి కోసం ప్రసంగించడం సంతోషకరమన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ వచ్చే ఎన్నికల్లో మనోసారి గెలవడం ఖాయమన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:**

అమరావతిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో గురువారం సీఎం చంద్రబాబును సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని అభివృద్ధి అంశాల గురించి సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ చర్చించారు. నియోజకవర్గంలోని పలు సమస్యల గురించి వివరించారు. అందులో ప్రధానంగా సూళ్లూరుపేట నందు ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహించేందుకు నిధులు మంజూరు చేయవలసిందిగా ఆమె కోరారు. పెళ్లకూరు మండలంలోని ఒక



గురుకుల పాఠశాల మంజూరు చేయవలసింది గా కోరారు. నియోజకవర్గంలోని అభివృద్ధికి సంబం ధించి (రోడ్లు, భవనాలు, రహదారులు, జల వనరులకు) అధిక నిధులు కేటాయించాలని నియోజకవర్గ అభివృద్ధికి సహాయం చేయాలని కోరారు.ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులను మంజూరు చేయించారు. అభివృద్ధి తదితర ప్రధాన సమస్యలతో పాటు నియోజక వర్గంలోని ఆయా మండలాల్లోని ముఖ్యమైన సమస్యలను సీఎం చంద్రబాబుకు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని విన్నవించారు.



## కార్తీక వనభోజనాలకు నటుడు సుమన్‌కి ఆహ్వానం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ సినీ నటుడు సుమన్ గౌడ్ ని ఈరోజు శ్రీకాళహస్తిలో జరుగు కార్యక్రమంనకు ఆహ్వానం పలకడం జరిగింది. ఈ కార్యక్రవంనకు పెద్దలు శ్రీకాళహస్తి గౌడ సంక్షేమ సంఘం చైర్మన్ పర్వతాల చంద్రశేఖర్ గౌడ్. గౌరవ అధ్యక్షులు అత్తిరాల శ్రీరాములు గౌడ్. బాలాజీ తిరుపతి జిల్లా లీగల్ అడ్వైజర్ ఉదయగిరి మోహన్ గౌడ్. మాజీ జిల్లా గౌడ్ చైర్మన్. విద్యావంతుడు బీసీ విద్యా సంఘం అధ్యక్షులు పచూరి నారాయణ గౌడ్ శ్రీకాళహస్తి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు తిరుకాల ఆనంద్ గౌడ్. తిరుపతి జిల్లా కల్లుగీత కార్మికులు సంఘం అధ్యక్షులు త్రిపురాంజి భక్తి కృష్ణయ్య గౌడ్. పెళ్లకూరు మండలం గౌడ సంఘం అధ్యక్షులు అట్ల కృష్ణయ్య గౌడ్. చక్రధరి గౌడ్. జడపోలు మునిశేఖర్ గౌడ్. సుమన్ గౌడ్ ని సన్మానంలో పలువురు గౌడ్ సోదరలు పాల్గొన్నారు.

## గంగమ్మ ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయ నిర్మాణం కోసం చెన్నై వాస్తవ్యులు వాసవి షణ్ముగం దంపతులు 1,02,346 రూపాయలు విరాళంగా అందించారు. ఈ మేరకు గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం డిప్యూటీ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆలయానికి విచ్చేసి పునర్నిర్మాణ పనులు పరిశీలించారు. వీలైనంత త్వరగా ఆలయ పనుల నిర్మాణం పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఏ జయ కుమార్ తెలిపారు.



## శ్రీకాళహస్తి దేవస్థానంలో ఆకాశదీపం

**శ్రీకాళహస్తి అర్బన్ మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసంలి సందర్బంగా 21వ రోజు సాయంత్రం శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఆకాశ దీపం కార్యక్రమాన్ని దేవస్థానం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వణాధికారి సతీమణి టి.సుధా. ఏఈఓ హేమమాలిని. సురేష్. ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. ఫోటో ఆకాశదీపం కార్యక్రమంలో దేవస్థానం అధికారులు



## 786 రఫీ తండ్రి ఉత్తర క్రియలో పాల్గొన్న మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

**నాయుడుపేట, టౌన్ మేజర్:** టిడిపి నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ తండ్రి షేక్. చాన్ బాషా ఉత్తర క్రియలో గురువారం మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ నెలవల సుబ్రహ్మణ్యం ఉత్తర క్రియలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పాల్గొని నివాళు లర్పించారు.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మండల అధ్యక్షులు గుజ్జుల పూడి విజయ్ కుమార్ నాయుడు, గున్నం సేవ ట్రస్ట్ అధినేత తేదేపా నాయకులు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి, సిరసం బెట్టి విజయ్ భాస్కర్ రెడ్డి,దార్ల రాజేంద్ర,రవీంద్రారెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్,మండల ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి,పసల గంగా ప్రసాద్, ముత్యాలయ్య, పసల చెంగయ్య,జి. మస్తాన్, కోటేశ్వరరావు,పలువురు టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈఓ దేవస్థానం ఆస్తులు కాపాడండి

**- దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు.**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం రాజగోపురం ముందు ఉన్న గాంధీ మహాత్ముని విగ్రహం పక్కన దేవస్థానానికి సంబంధించిన స్థలంలో ప్రైవేటు వ్యక్తులు ఐరన్ రాడ్స్ ని ఏర్పాటుచేసి కాంక్రీట్ సిస్టంతో దాదాపుగా 10 పోల్స్ నాటి ఉంటే దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది. హెూంగార్డ్ సిబ్బంది. ఇంజనీరింగ్ సిబ్బంది. డీసీబీ సిబ్బంది. ఆపక పోవడం నిర్మాణం ప్రారంభం అవ్వడం చూస్తుంటే ఆశ్చర్యకరంగా ఉంది. ఒక విధంగా బాధాకరంగా ఉంది. ఇంతమంది సిబ్బంది ఉండి మీ దృష్టికి ఎందుకు తీసుకు రాలేదు,దృష్టికి వచ్చినా మీరు చర్యలు తీసుకోవట్లేదా అని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ లో భాగమైన స్థలం అది అక్కడ నివాసం ఉన్న శ్రీకాళహస్తి ప్రజలు దేవస్థానం మాస్టర్ ప్లాన్ ద్వారా అభివృద్ధి చెందితే అందరికీ కూడా ఉపయోగంగా ఉంటుందని చెప్పి స్వచ్ఛందంగా వారి స్థలాలను ఇచ్చి దేవస్థానం ద్వారా కాంపౌండ్ చేసింన స్థలాలవి. అటువంటి స్థలంలో ఇంజనీరింగ్ సిబ్బందికి తెలియకుండా ఎవరో ప్రైవేట్ వ్యక్తులు కాంక్రీట్ సిస్టంతో వర్క్



చేస్తున్నప్పటికీ నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉండడం చాలా బాధాకరం. దయచేసి ఈఓ వెంటనే మీరు చర్యలు తీసుకొని అక్కడున్న పిల్లర్స్ ను తొలగించి దేవస్థానం ఆస్తుల్ని కాపాడవలసిందిగా పత్రికా ద్వారా మిమ్మల్ని విన్నవించుకుంటున్నాం. మీరు వెంటనే కూడా పరిశీలించవలసిందిగా తెలియజేసుకుంటున్నాం. ఆధ్యాత్మిక వాతావరణం ఉండాలి గాని అక్కడ వ్యాపార వాతావరణం ఉండకూడదు వ్యాపార ఉద్దేశంతోనే అక్కడ ఏర్పాటు అయినట్లుగా భావిస్తున్నాము వెంటనే సిబ్బందిని పంపించి ఎవరు ఆ పని చేసినది విచారించి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

## గ్రామ రెవిన్యూ సహాయకుల జిల్లా కమిటీ ఏకగ్రీవం

**రొంపిచెర్ల- మేజర్ న్యూస్:** గ్రామ రెవిన్యూ సహాయకుల జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ రెవెన్యూ సహాయకుల రాష్ట్ర అధ్యక్షులు గరికపాటి బ్రహ్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ జానీ భాష ఆధ్వర్యంలో చిత్తూరు రెవిన్యూ భవనం నందు రెవిన్యూ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఇందులో రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఎస్.ఎమ్.హుసేన్, ప్రధాన కార్యదర్శిగా ఎన్. సుధాకర్, ట్రెజరర్ గా పి. పన్నీర్ సెల్వం, వైస్ ప్రెసిడెంట్ గా వైస్ ప్రెసిడెంట్ గా ఎస్. కె. ఇబ్రాహీం, జాయింట్ సెక్రటరీ గా జీవ రత్నం ఎన్నుకున్నారు. వీరితో పాటుగా రెవిన్యూ అసోసియేషన్ లో వీఆర్ఏలకు అవకాశం కల్పించారు. అందులో జిల్లాలోని రొంపిచెర్ల మండలానికి సంబంధించి జిల్లా గౌరవ అధ్యక్షులుగా వై.లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా ఇర్ఫాన్ అలీ ను రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.




**రొంపిచెర్ల వీఆర్ఏలకు జిల్లా కమిటీలో అవకాశం**

రాష్ట్ర గ్రామ రెవిన్యూ అసోసియేషన్ లో రొంపిచెర్ల మండలం వీఆర్ఏ లు వై.లక్ష్మణ్, ఎస్.ఇర్ఫాన్ అలీ ని రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్ను కుంది. జిల్లా గౌరవాధ్యక్షులుగా లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా ఎస్.ఇర్ఫాన్ అలీ ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు అనేకం ఉన్నాయని అన్నారు. వాటిని తొందరగా సాధించుకునే ప్రయత్నంలో భాగంగానే అన్ని వీఆర్ఏ సంఘాలతో చర్చించి అందరి సహకారంతో ముందుకెళ్లాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ లో భాగమై వీఆర్ఏ ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

## పాఠశాలల పనివేళల పెంపు సరికాదు

**ఎస్టియు తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ గుమ్మడి మురళి**



**శ్రీకాళహస్తి అర్బన్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాఠశాల పనివేళలు పెంపు సరైన నిర్ణయం కాదని ఎస్టీయూ తిరుపతి జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ గుమ్మడి మురళి పేర్కొన్నారు. గురువారం ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అభ్యసన సంసిద్ధత. రవాణా సౌకర్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా పాఠశాలల పనివేళలను పెంచడం సరికాదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 5 నుండి 15 కిలోమీటర్లు దూరం నుండి విద్యార్థులు పాఠశాలలకు వస్తారన్నారు. సకాలంలో రవాణా సౌకర్యం లేకపోవడం వలన బాలికలకు భద్రత పరమైన సమస్యలు ఉత్పన్న మవుతాయి అని అన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో బిల్వార్చన

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా రెండవ లక్ష బిల్వార్చన. కుంకుమార్చన కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామికి దూప దీప నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అభిషేక గురుకుల రాజేష్ గురుకుల్, వేద పండితులు, అర్చకులు టెంపుల్ ఇన్స్పెక్టర్ హరిబాబు యాదవ్. ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.





## జగన్మోహన్ రెడ్డిని కలిసిన రాజేష్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో గురువారం సత్యవేడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నూక తోటి రాజేష్ కలిశారు. నియోజకవర్గంలోని కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డిని కలవాలని కోరుతున్నారని తెలియజేయడంతో సానుకూలంగా స్పందించిన జగన్మోహన్ రెడ్డి తదుపరి తేదీని ప్రకటిస్తానని తెలియజేసినట్లు రాజేష్ చెప్పారు. సత్యవేడు నియోజకవర్గంలో రాజేష్ బాగా పనిచేస్తున్నాడని, కార్యకర్తలకు అండగా ఉంటున్నారని, ఇదే రీతిలో ముందుకు వెళ్లాలని రాజేష్ కు జగన్మోహన్ రెడ్డి సూచించారు. ఎంపీ గురుమూర్తిని రాజేష్ కు అండగా నిలవాలని తెలిపారు.

## ఎక్సైజ్ దాడులు

**వాకాడు మేజర్ న్యూస్ :** వాకాడు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్, సిబ్బంది గురువారం కోట మండలం నెల్లూరు పల్లి కొత్తపాలెం గ్రామంలో దాడులు నిర్వహించగా ఆ గ్రామానికి చెందిన శివయ్య అనే వ్యక్తి వద్ద 10 క్వార్టర్ బాటిళ్లు ఉండడంతో ఆ బాటిళ్లు ను స్వాధీనం చేసుకొన్నారు.ఈ మేరకు కేసు నమోదు చేశారు. బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు జరిపితే కేసు లు నమోదు చేస్తామని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ యు వి ఎస్ ప్రసాద్ హెచ్చరించారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.